జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 203 విశాఖపట్నం | శనివారం 09 ఏప్రిల్ 2022 | 8 పేజీలు | వెల : 5.00

# జగన్ లెక్కే వేరా..?

## అసంతృప్తి చల్లారుతుందా...?



విజయవాడ, ఏప్రిల్ 8, : ఏపీ సీఎం వైఎస్ జగన్ తన మంత్రివర్గాన్ని మార్చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న మంత్రివర్గం మొత్తం రాజీనామా చేయగా.. వీరిలో నలుగురైదుగుర్ని తిరిగి కొనసాగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. గురువారం మధ్యాహ్నం సీఎం జగన్ అధ్యక్షతన చివరిసారిగా మంత్రులతో కేబినెట్ భేటీ జరిగింది. అనంతరం మంత్రులంతా తమ పదవులకు రాజీనామా చేశారు. అసలు జగన్ మంత్రివర్గాన్ని మార్చేస్తుండటానికి కారణం ఏంటి..? ఈ వ్యూహం ఆయనకు ఎలా కలిసి వస్తుందని భావిస్తున్నారు..?

2019 అసెంబ్లీ ఎన్నికల్లో 151 సీట్లను గెలుచుకొని అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్.. రెండున్నరేళ్ల తర్వాత మంత్రివర్గాన్ని పూర్తిగా మార్చేస్తానని అప్పట్లోనే చెప్పారు. ఇప్పుడున్న మంత్రులు మరో రెండున్నరేళ్లు మాత్రమే పదవుల్లో కొనసాగుతారని.. తర్వాత వారి స్థానాల్లో వేరే వారికి అవకాశం ఇస్తానని చెప్పారు. ఈ మాట చెప్పడం ద్వారా పదవుల నుంచి తప్పుకుంటున్న మంత్రులు అసంతృప్తితో ఉండకుండా ముందుగానే జగన్ జాగ్రత్త పడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం జగన్ చరిష్మాతోనే వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చింది. కానీ అధికారాన్ని నిలబెట్టుకోవాలంటే ప్రజల్లో వ్యతిరేకత లేకుండా జాగ్రత్తపడాలి. మళ్లీ గెలవడానికి జగన్ పాలన, మంత్రుల పనితీరే గీటురాయి కానుంది. అందుకే సీఎం జగన్ వ్యూహాత్మకంగా కేబినెట్‌ను మార్చేస్తున్నారని భావించొచ్చు. స్తుత మంత్రుల్లో కొందరి పనితీరు పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఉంది. చేతల కంటే మాటలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారనే అభిప్రాయం జనాల్లో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో వారిని మంత్రి వర్గం నుంచి తప్పించడం మినహా మరో మార్గం లేదు. నోటి దురుసు మంత్రులతో ప్రభుత్వానికి జరిగే మేలు కంటే నష్టం వాటిల్లే అవకాశాలే ఎక్కువ. కాగా, ఇంకొందరు మంత్రులు (మిగతా 2లో..)

## బొగ్గు కొరత వల్ల దేశవ్యాప్తంగా విద్యుత్ సంక్షోభం: ఏపీ ఇంధన శాఖ



విజయవాడ: బొగ్గు కొరత వల్ల దేశ్యవాప్తంగా విద్యుత్ సంక్షోభం నెలకొందని ఏపీ ఇంధన శాఖ కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఉక్రెయిన్-రష్యా యుద్ధం వల్ల బొగ్గు దిగుమతి చేసుకునే పరిస్థితి లేదన్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ సమస్య ఉందన్నారు. ఏపీలో ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి 185 మిలియన్ యూనిట్లు మాత్రమేనని పేర్కొన్నారు. వేసవిలో ఒక్కసారిగా డిమాండ్ పెరిగిందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 240 మిలియన్ యూనిట్లకు చేరుకుందని తెలిపారు. ఉత్పత్తి, డిమాండ్ మధ్య 50 మిలియన్ యూనిట్ల వ్యత్యాసం ఉందని వివరించారు. రోజుకి రూ.30 కోట్లతో అదనంగా విద్యుత్ కొనుగోలు చేస్తున్నామన్నారు. ఎంతపెట్టి అయినా కొనేందుకు సిద్ధంగా ఉన్నా.. విద్యుత్ అందుబాటులో లేదని శ్రీధర్ పేర్కొన్నారు.

## పరిశ్రమలకు వారానికో రోజు పవర్ హాలిడే



తిరుపతి రూరల్: ఎస్పీడీసీఎల్ పరిధిలోని ఐదు జిల్లాల్లో పరిశ్రమలకు వారానికి ఒక రోజు పవర్ హాలిడే అమలు చేయనున్నట్లు ఆ సంస్థ సీఎండీ హరనాథ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా చిత్తూరు జిల్లాలో పుత్తూరు డివిజన్‌ను మినహాయించి, మిగతా అన్ని డివిజన్లలో శుక్రవారం పవర్ హాలిడే అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగం బాగా పెరిగిన నేపథ్యంలో గృహ (మిగతా 2లో..)

## మేనమామగా పిల్లలను... చదివించే బాధ్యత నాది: జగన్



నంద్యాల: పిల్లలకి ఇచ్చే చిక్కీపై సీఎం బమ్మ ఉందంటూ చిల్లర రాజకీయాలతో రాద్ధాంతం చేస్తున్న ఘనత చంద్రబాబునాయుడు, ఎల్లో మీడియాదేనని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. నంద్యాల జగనన్న వసతి దీవెన కార్యక్రమంలో పాల్గన్న ఆయన.. ప్రతీ ఇంటి మేనమామగా పిల్లలను చదివించే బాధ్యత తనదని మరోసారి తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. ఎల్లో పార్టీ కడుపు మంట, అసూయకు మందే లేదని.. చివరికి పిల్లలకు అందుతున్న సంక్షేమ పథకంపై కూడా అక్కసు వెల్లగక్కుతున్నారంటూ జాలిపడ్డారు. గత ప్రభుత్వం హయాంలో తక్కువగా ఉన్న జీఈఆర్ రేషియో, ప్రభుత్వ బడులలో చదువుతున్న పిల్లల సంఖ్యను.. పెంచిన ఘనతను తమ ప్రభుత్వానిదేనని, ఆయన వివరించారు. నాడు-నేడుతో బడుల రూపురేఖలను మారుస్తూ.. సర్కారీ బడులకు మంచి రోజులు తీసుకొచ్చామని సీఎం జగన్ తెలిపారు. మంచి పనులను ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు, ఎల్లో మీడియాకు పట్టట్లేదని, పార్లమెంట్ వేదికగా చేసుకుని కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు జేసేందుకు ప్రయత్నిస్తున్న గొప్ప ఘనత వాళ్లదన్నారు. ఎక్కడైనా ప్రతిపక్షాలు అనేవి రాష్ట్రం పరువు కోసం ఆరాటపడతాయని.. కానీ, మన రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యమైన ఏంటంటే.. ఇలాంటి ప్రతిపక్ష నేత.. ఆయన దత్త పుత్రుడు, ఎల్లో మీడియాలు ఉండటం.. పరువు తీయడం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇవేవీ తనను బెదిరించలేవని, ప్రజల దీవెనలతో 'జగన్ అనే నేను' ఈ స్థానంలోకి వచ్చానని గుర్తు చేశారు. దేవుడి దయతో మరింత మంచి చేసే అవకాశం కలగాలని మనసారా కోరుకుంటున్నట్లు సీఎం జగన్ చెప్పారు.

## అలా మాట్లాడి సహనాన్ని పరీక్షించొద్దు: పవన్ కల్యాణ్




అమరావతి: వ్యక్తిగత అజెండాతో జనసేనని స్థాపించలేదని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యోగులు రోడ్డెక్కడానికి, కౌలు రైతుల ఆత్మహత్యలకు..వైసీపీ ప్రభుత్వ విధానాలే కారణమని మండిపడ్డారు. ప్రభుత్వ విధానాలు, పాలసీల గురించి మాట్లాడితే.. తనను వ్యక్తిగతంగా రాక్షసుడు, దుర్మార్గుడు అంటున్నారన్నారు. వైసీపీ నేతలు నోటికి వచ్చినట్లు మాట్లాడి తన సహనాన్ని పరీక్షించొద్దని హెచ్చరించారు. అనధికార విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడిపోతున్నారని చెప్పారు. పవర్ హాలిడే ప్రకటనతో పారిశ్రామిక అభివృద్ధికి విఘాతం కలుగుతుందన్నారు. 36 లక్షల మంది కార్మికుల ఉపాధికి దూరమవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక పీపీఏలు రద్దు చేసిందని పవన్ కల్యాణ్ తెలిపారు.

## బెంగుళూరులోని 7 స్కూళ్లకు ఒకేసారి బాంబు బెదిరింపు




బెంగళూరు: కర్ణాటక రాజధాని బెంగళూరులో బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. నగరంలోని ఏడు పాఠశాలలకు ఒకేసారి బాంబు బెదిరింపులు వచ్చాయి. శుక్రవారం ఉదయం 11 గంటలకు ఒకేసారి ఏడు పాఠశాలకు ఈ మెయిల్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చాయి. దీంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. బెదిరింపులు వచ్చిన పాఠశాలలకు హుటాహుటినా చేరుకొని పోలీసులు బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేశారు. స్కూళ్ల నుంచి విద్యార్థులను ఖాళీ చేశారు. 'మీ పాఠశాలలో శక్తివంతమైన బాంబులు పెట్టాం. (మిగతా 2లో..)

## 'వైసిపి వేధింపులకు సొంత పార్టీ వ్యక్తులు కూడా బలవుతున్నారు': చంద్రబాబు



చిత్తూరు జిల్లా: కుప్పం తిరుపతి గంగమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ ఆత్మహత్యపై టిడిపి అధినేత చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. పార్థసారథి ఆత్మహత్య, కుప్పంలో ఆందోళనలపై ఆయన ఆరా తీశారు. సొంత పార్టీ నేతల కారణంగానే.. పార్థసారథి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు చంద్రబాబుకు వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వైసిపి వేధింపులకు సొంత పార్టీ వ్యక్తులు కూడా బలవుతున్నారన్నారు. డబ్బులకు పదవులు అనే విష సంస్కఅతిని.. వైసిపి నేతలు కుప్పంలో కూడా తీసుకొచ్చారని మండిపడ్డారు. సొంత పార్టీలో అవమానాలకు ప్రాణాలు తీసుకోవడం విచారకరమన్నారు. పార్థసారథి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే... కుప్పం తిరుపతి గంగమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ పార్థసారథి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. గురువారం కుప్పం తిరుపతి గంగమ్మ దేవస్థానం పాలకమండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఇదే పాలకమండలిలో పార్థసారథిని సభ్యునిగా ప్రభుత్వం నియమించింది. అయితే గత రెండేళ్లుగా పార్థసారథి ఛైర్మన్‌గా పనిచేశారు. కరోనా కారణంగా నామమాత్రంగానే ఛైర్మన్‌గా ఉన్నారు. మరోసారి తనకు ఛైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు. అయితే ఛైర్మన్‌గా మంజునాథ్‌ని ప్రభుత్వం నియమించడంతో పదవి ఇవ్వలేదనే మనస్తాపంతోనే పార్థసారథి ఆత్మహత్య చేసుకున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



# వినతిపత్రాలు ఎన్ని ఇచ్చినా.. చేనేతల వెతలను.. నేతలు పట్టించుకోరేం...!?



చీరాల, ఏప్రియల్ 8, ప్రజాపాలన : చేనేతల వెతలను, అధికారంలో ఉన్న నేతలు, పట్టించుకోకపోవటం దారుణమని, నూలు, సిల్కు తదితర చేనేతవృత్తికి ఆధారమైన, ముడిసరు కుల ధరలు పెంచివేయడం వలన, చేనేతల జీవనం స్తంభించి పోయింది అని, అయినా ప్రభుత్వా లు పట్టించుకోక పోవడం కడుశోచనీయమని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత జన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మాచర్ల మోహనరావు ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత జన సమాఖ్య ఆధ్వర్యంలో, ముడి సరుకు ధరలను పెంచడాన్ని నిరసిస్తూ, తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ, జీఎస్టి ఎత్తివేయాలని కోరుతూ, ఈపూరుపాలెం, జాండ్రపేట ప్రాంతాలనుండి చీరాలకు ర్యాలీలు నిర్వహించారు. బైక్ ర్యాలీ తో పాటు, పాద యాత్ర చేస్తూ, జీఎస్టి ఎత్తివేయాలని,పెంచిన ముడిసరుకు ధరలను తగ్గించాలని, నినాదాలు చేశారు.అనంతరం ఇరు వైపుల నుండి గడియార స్తంభం సెంటర్ కు చేరుకొని, తదుపరి తహసీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి ధర్నా చేశారు.రాష్ట్ర చేనేత జన సమాఖ్య ఆధ్వర్యంలో, చేనేతల ర్యాలీ విజయవంతం చేనేత వృత్తికి ప్రాణాధారమైన నూలు, పట్టు మరియు జరీ ధరల పెరుగుదలను నిరసిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయా ధరలను నియంత్రణ చేయమని మరియు ఈ సాకుతో చేనేత కార్మికులు కోల్పోయిన పనికి వృత్తి భరోసా కల్పించమని కోరుటలో భాగంగా, జాండ్రపేట సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం, చీరాల వరకు జరిగిన ర్యాలీలో చేనేత కార్మికులు పాల్గొని విజయప్రదం చేసారు. ఈ కార్యక్రమం జాండ్ర పేట గ్రామం నుండి ముంతావారి సెంటర్, గర్ల్స్ హై స్కూల్ మీదుగా రైల్వే స్టేషన్ వరకు, అక్కడనుండి దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పార్క్ మీదుగా గడియారం స్తంభం సెంటర్ నుంచి తహశిల్దార్ కార్యాలయం, చీరాలకు చేరి అదుపు లేకుండా పెరిగిన శిల్క్, కాటన్,జరీ ధరలను నియంత్రించి, చేనేత కార్మికులకు నిరంతర పనిని కల్పించాలని,చేనేతలకు ప్రాణాధారమైన శిల్క్, కాటన్, జరీ యారన్ ధరలను వెంటనే తగ్గించాలని, శిల్క్ కాటన్, జరీ యారన్ ధరలపై 30 శాతం సబ్సిడీ ఇవ్వాలని, చేనేత కార్మికులకు వృత్తి భరోసా కల్పించాలని, చేనేత వస్త్ర ఉత్పత్తులకు అవసరమయిన రామెటీరియల్ మరియు చేనేత ఉత్పత్తులపై జీఎస్టి ను ఎత్తివేయాలని, చేనేతల స్థితిగతులపై అధ్యయనం చేసి నివేదిక ఆధారంగా తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని, చేనేత కార్మికుల జీవనోపాధిని దెబ్బతీస్తున్న పవర్లూమ్స్ పై చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేసి చర్యలు తీసుకోవాలని, చేనేత కార్మికుల కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని,తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ, తమ ఆవేదన ప్రభుత్వానికి తెలియ జేయాలని విన్నవించుకుంటూ, డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. పంది ళ్ళపల్లి నుండి ఈపూరుపాలెం వరకు గల గ్రామాల నుండి 400 మంది చేనేత కార్మికులు పాల్గొన్నారు. చేనేత కార్మికులు మరియు చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేస్తూ ర్యాలీను విజయవంతం చేసారు. తహశీల్దార్ కార్యాలయం దగ్గర ప్రజలనుద్దేశించి చేనేత నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవన వీర నాగేశ్వర రావు, మాచర్ల మోహన్‌రావు, కూరపాటి నారాయణ, సుబ్బారావు, శేషగిరి, వీరవేణి, ధనుంజయ్, లేళ్ల భాస్కర రావు, మునగాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కొండముది లో రైతులకు అవగాహన కార్యక్రమం



పొన్నూరు ఏప్రిల్8 (ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు మండలం కొండముది గ్రామ రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్ తిరుమల దేవి అధ్యక్షత న గ్రామంలోని రైతులకు సమావేశం జరిగింది. వచ్చేనెల 1నుండి పంట సాగు దారులకు విస్తృత ప్రయోజనాలు చేకూర్చే 'పంట సాగు దారుల హక్కు పత్రాల'ను ప్రభుత్వం జారీ చేయనున్నదని తెలిపారు. భూమి లేని కౌలుదారుల వివరాలు సేకరిస్తున్నా మని కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏ.ఒ.సత్యానంద్ ప్రస్తుతం అమల్లో వున్న వివిధ వ్యవసాయ యాంత్రీకరణ పథకాలను గ్రామ రైతులకు వివరించి మరింత సమాచారం కొరకు కార్యాలయం నందు సంప్రదించవలసిందిగా సూచించారు.కార్యక్రమంలో ఎం.పి.ఇ.ఒ.పవన్ కుమార్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మోకాళ్లమీద బైఠాయించి, బిజెపి నేతల అర్ధనగ్న ప్రదర్శన



చీరాల, ఏప్రియల్ 8, ప్రజాపాలన : వేళాపాళా లేని కరెంట్ కోతల వల్ల, ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని, తక్షణమే సమస్యలను పరిష్కరించి, కరెంటు సరఫరా సక్రమంగా ఇవ్వాలని, భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు ముప్పల వెంకట రమణారావు డిమాండ్ చేశారు.చీరాల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో , స్థానిక వాడరేవు రోడ్డు లోని విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద, మోకాళ్లమీద ధర్నా చేయడంతోపాటు, అర్ధనగ్న ప్రదర్శన చేస్తూ, నిరసన తెలిపారు. అనంతరం విద్యుత్ డి ఇ కి వినతిపత్రం అందజేసి, తక్షణమే విద్యుత్ సరఫరాలో కోతలు లేకుండా చూడాలని, విజ్ఞప్తి చేశారు.విద్యార్థులకు పరీక్షల వేళ, ఇలా కరెంటు లేకపోతే ఇబ్బంది పడరా?,అంటూ ప్రశ్నించారు.అంతే కాకుండా ప్రైవేటు ఉద్యోగస్తులు కొందరు వర్క్ ఫ్రం హోం చేస్తున్నారని, వారికి కూడా కరెంటు లేకపోతే, జీవనోపాధి దెబ్బ తింటోంది అన్న విషయాన్ని, ప్రభుత్వం గుర్తించాలి అన్నారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, ఎప్పుడు పడితే అప్పుడు చెప్పాపెట్టకుండా కరెంటు కోతలు విధించడం వల్ల మరియు ఎక్కువ సేపు కరెంటు కోతల (రోజుకు 12 గంటల పైనే) వల్ల పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు, బాలింత లు, వృద్ధులు, చిన్నపిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని, ఈ మధ్యనే కరెంటు చార్జీలు పెంచటమే కాకుండా కరెంటు కోతలు విధించడం వల్ల చాలా మంది బాధపడుతున్నారు. పగలంతా కష్టపడే శ్రామికులు రాత్రి పూట కరెంటు కోత వల్ల ఎండల మూలంగా దోమలు మూలం గా నిద్రలేక రాత్రంతా పడిగాపులు పడి మరుసటి రోజు పనిలోకి వెళ్ళలేక ఇంటి వద్దనే ఉండిపోవాల్సి వస్తుంది.

కనుక ఎక్కువ రేటుకు అయి నను, కరెంటును కొనుగోలు చేసి ప్రజల యొక్క బాధను తొలగించి, అంధకార ఆంధ్ర ప్రదేశ్ ను వెలుగులతో నింపవలసిందిగా కోరుతూ, డి ఈ.కి మెమోరాండం అందజేశారు. అలాగే విసన కర్రలు పంపిణీ చేసి విద్యుత్ కోతల నేపథ్యంలో విసన కర్రలే దిక్కు అని ఈ దు స్థితి ని మార్చేలా,ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళనా కార్య క్రమాలను ఉధృతం చేస్తామనిహెచ్చరించారు.కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు, ముప్పల వెంకటరమణారావు అసెంబ్లీ కన్వీనర్ అర్వపల్లి కుమార్, చీరాల పట్టణ అధ్యక్షులు శంకర శెట్టి నాగేశ్వరరావు, చీరాల రూరల్ మండల అధ్యక్షులు గౌరాబత్తుని జయశంకర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ పింజల భరణి రావు, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు నాసిన మణికుమార్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు రత్నం, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు శవనం రామస్వామి రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండపు రాజు, అసెంబ్లీ కోకన్వీనర్ వింజమూరి శ్రీనివాసరావు, బిట్రా శ్రీనివాసరావు,బిట్రా ప్రభాకర్‌రావు, రాంబాబు వేముల వెంకటేష్,తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్ లెక్కే వేరా..?

(మొదటి పేజీ తరువాయి)

తమ పని తాము చేసుకుంటూ పోతున్నారు. ఇలాంటి వారిని కూడా మంత్రి వర్గం నుంచి తొలగించడం వెనుక కారణం లేకపోలేదు. ఇలాంటి వారి సేవలను పార్టీ కోసం వాడుకోవాలనేది జగన్ యోచన. 2024 అసెంబ్లీ ఎన్నికలు జగన్‌కు ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలవడం కాదు భారీ మెజార్టీతో గెలవాలనే పట్టుదలతో జగన్ ఉన్నారు. కాబట్టి ఇప్పటి వరకూ మంత్రులుగా పని చేసిన వారు ఇక నుంచి పార్టీ కోసం పాటుపడాలనేది సీఎం విధించబోయే టార్గెట్. అందులో విజయం సాధించిన వారికే వైఎస్సార్సీపీ తిరిగి అధికారంలోకి వచ్చాక మళ్లీ మంత్రి పదవులు దక్కుతాయి.సాధారణంగా ఐదేళ్లు మంత్రులుగా పని చేసిన వారికి క్షేత్ర స్థాయి కార్యకర్తలు, సాధారణ ప్రజానీకంతో సంబంధాలు తగ్గిపోతాయి. అందుకే పార్టీ భారీ మెజార్టీతో గెలిచినప్పటికీ.. కొందరు మంత్రులు ఎన్నికల్లో ఓడిపోతుంటారు. ఇప్పుడు మంత్రి పదవులకు రాజీనామా చేస్తున్న నాయకులకు తిరిగి సాధారణ ప్రజానీకం, పార్టీ కార్యకర్తలకు దగ్గరయ్యే అవకాశం లభించినట్లే భావించాలి.ఇదే కేబినెట్‌ను ఐదేళ్లపాటు కొనసాగిస్తే.. 150 మంది ఎమ్మెల్యేల్లో కేవలం కొందరికే మంత్రులుగా అవకాశాలు ఇవ్వడం సాధ్యపడుతుంది. కానీ కేబినెట్ పదవి ఆశిస్తోన్న మిగతా సీనియర్ నేతలు అసంతృప్తికి లోనయ్యే అవకాశం ఉంది. ఇలాంటి వారికి అవకాశం ఇవ్వడం ద్వారా ఎక్కువ మందికి అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. అంతేకాదు ఎన్నికలు దగ్గర్లో ఉండటంతో మాటలు, చేతల విషయంలో కొత్త మంత్రులు ఆచితూచి వ్యవహరించే వీలుంది.స్థూలంగా చూస్తే.. ప్రజా వ్యతిరేకతను తగ్గించుకోవడం, ఆశావహులు అసంతృప్తి చెందకుండా చూడటం.. ప్రస్తుత సీనియర్ మంత్రుల్లో కొందరికి వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు బాధ్యతలను అప్పగించడం అనేవి జగన్ వ్యూహాలుగా కనిపిస్తున్నాయి. మరి ఈ వ్యూహాలు వైఎస్సార్సీపీ తిరిగి అధికారంలోకి రావడానికి ఎంత వరకు ఉపయోగపడతాయో చూడాలి.

## పరిశ్రమలకు వారానికో రోజు పవర్ హాలిడే

(మొదటి పేజీ తరువాయి)

వినియోగదారులకు మెరుగైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రస్తుతం పరిశ్రమలకు వారానికోరోజు వారాంతపు సెలవులను అమలు చేస్తున్నాయని, దీనికి అదనంగా ఒకరోజు పవర్ హాలిడేను అమలు చేయాలని పారిశ్రామిక వినియోగదారులకు సూచించారు. ఈనెల 8 నుంచి 22వ తేదీ వరకు రెండు వారాలపాటు పవర్ హాలిడే అమలులో ఉంటుందన్నారు. ప్రస్తుతం కోవిడ్-19 పరిస్థితుల నుంచి బయటపడుతున్న నేపథ్యంలో పరిశ్రమలు, వాణిజ్య విద్యుత్ వినియోగం అధికమైందన్నారు.విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన స్థాయిలో బొగ్గు లభ్యత లేకపోవడం, పవర్ ఎక్స్చేంజ్‌లలో డిస్కమ్‌లకు 14వేల మెగావాట్ల విద్యుత్తు అవసరం కాగా కేవలం 2వేల మెగా వాట్ల విద్యుత్ మాత్రమే ఉన్నందున సమస్యకు కారణమవుతోందన్నారు. విద్యుత్ కోతల నివారణకు చర్యలు చేపడుతున్నామని.. విద్యుత్ సరఫరా తీరును ప్రతిరోజూ సమీక్షించి, మెరుగై నసరఫరాకు తగిన నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

## సారా నిర్మూలన కొరకు బెల్లం వర్తకులు, ఎగుమతిదారులతో సమావేశం నిర్వహించిన ఎస్.ఈ.బి జాయింట్ డైరెక్టర్



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి:తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ శ్రీ ఐశ్వర్య రస్తోగి, ఆదేశాల మేరకు, ఎస్.ఈ.బి జాయింట్ డైరెక్టర్ ఎ.రమాదేవి మరియు అడిషనల్ ఎస్పి ఈస్ట్ జోన్ ఎ.టి.వి.రవికుమార్ శుక్రవారం ఈస్ట్ జోన్ ఆఫీసులో (వెంకటేశ్వర మార్కెట్) బెల్లం హెూల్-సేల్ వర్తకులు, ఎగుమతిదారులతో సమావేశం నిర్వహించి వారికీ తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఈబి జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని పాడుచేసే నాటుసారా నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు, జిల్లా వ్యాప్తంగా నాటుసారా తయారు చేసే వ్యక్తులపై నిఘా మరింత పెంచామని, నాటుసారా నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలీసులు, ఎస్ఈబీ సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ మెరుపుదాడులు నిర్వహించి బెల్లం ఊటలను ధ్వంసం చేయడమే కాకుండా నాటు సారా తయారీదారులపై కేసులు నమోదు చేసి నాటుసారా నిర్మూలనకు కృషి చేస్తున్నామన్నారు. బెల్లం వర్తకులు మరియు ఎగుమతిదారులు వారి వద్దకు వచ్చి బెల్లం కొనేవారి వివరాలను సంబంధిత రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయవలెను అలాగే నాటుసారా తయారిదారు వద్ద స్వాదీనం చేసుకున్న బెల్లంను అమ్మిన వర్తకులపై కేసు నమోదుచేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడునని ఈ సందర్భంగా హెచ్చరించారు. బెల్లం వర్తకులు మరియు ఎగుమతిదారులు నాటుసారా నిర్మూలనకు పోలీసు వారికీ తమవంతు సహకరించాలని. నల్ల బెల్లం అక్రమ రవాణా సమాచారాన్ని డయల్ 100కు తెలియజేస్తే చెప్పిన వారి పేర్లు రహస్యంగా ఉంచబడునని తెలియజేసారు.

## విద్యుత్ వైర్లుతో పొంచి ఉన్న ప్రమాదం





కోనసీమ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి:కోనసీమ జిల్లా, రావులపాలెం,కలిసిపోతున్న కరెంట్ తీగలతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకోస్తుందో అని ప్రజలు ప్రయాణికులు విద్యార్థులు భయం భయంతో ఆడలిపోతున్నారు మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో మెయిన్ రోడ్డులో ఉన్న రాపాక శ్రీరామచంద్రమూర్తి ఇంటి పక్కన విద్యుత్ లైన్లు ఉన్నాయి వాటి వైర్లు దగ్గరగా ఉండడంతో ప్రమాదం పొంచి ఉందని పలుమార్లు చుట్టూ పక్కల నివాసం ఉన్న వారే కాకా పలువురు ప్రయాణికులు కూడా ఆ శాఖ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటికి సమస్య పరిష్కరానికి కార్యరూపం దాల్చిలేదు గ్రామంలో అనేక చోట్ల కూడా విద్యుత్ తీగలు క్రిందకు రావడంతో ఇదే పరిస్థితులు నెలకొన్నాయి విద్యుత్ శాఖ అధికారులు ప్రతీ దానికి నిర్లక్ష్యంగా వ్యవహరించడం మండలం పరిధిలో పలు చోట్ల సమస్యలు ఏర్పాడుతూన్నాయి ప్రమాదాలు చోటు చేసుకుంటాన్నాయి మెయిన్ రోడ్డులో నిత్యం ప్రయాణికులు కాకుండా పాఠశాల విద్యార్థులు కూడా మసులుతుంటారని ప్రజానీకం వాపోతున్నారు ప్రమాదాలు జరికుండా వెంటనే కరెంట్ వైర్లు సమస్యలను పరిష్కరించాలని ప్రజలు ఉన్నత అధికారులను కోరుతున్నారు.

## త్రాగునీటి సరఫరాలో అలసత్వం వద్దు: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, ఏప్రిల్ 8 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి అధికారులు అలసత్వం వహించకుండా పనిచేయాలని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. పైపులైన్లకు మరమ్మతులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించామని తెలిపారు. పట్టణంలో అమృత పథకంలో నిర్మాణంలో ఉన్న రిజర్వాయర్ల పనులను పూర్తి చేయాలని ఆదేశించామని కాలువలు వదిలే నాటికి దుర్గాపురంలోని రిజర్వాయర్ ప్రజా వినియోగానికి వస్తుందని తెలిపారు.మిగిలిన బిసి కాలనీ, త్రీటౌన్ లోని రిజర్వాయర్ల పనులను కూడా వేగవంతం చేయడం జరిగిందన్నారు. టిడ్కో పథకంలో నిర్మించిన అపార్ట్ మెంట్లకు సంబంధించి మురుగునీటిని శుద్ధిచేసి కాలువలోకి వదిలే మురుగు నీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణం కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు .ఈ సమావేశంలో మున్సిపల్ డీఈ లు నారాయణరావు, రాజారావు ,ఏఈ లు కృష్ణమూర్తి శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## బెంగుళూరులోని 7 స్కూళ్లకు ఒకేసారి బాంబు బెదిరింపు


(మొదటి పేజీ తరువాయి)

అప్రమత్తం అవ్వండి. ఇది జోక్ కాదు సీరియస్. బాంబులు పేలితే మీతో సహా వందలాది మంది ప్రాణాలు కోల్పోతారు. వెంటనే పోలీసులకు కాల్ చేసి వాటిని తొలగించండి. ఆలస్యం చేయకండి. ఇప్పుడంతా మీ చేతుల్లోనే ఉంది.' అని లేఖలో రాసుంది.అయితే ఇప్పటి వరకు ఏ పాఠశాలలోనూ పేలుడు పదార్థాలు లభించలేదని బెంగళూరు నగర పోలీసు కమిషనర్ కమల్ పంత్ తెలిపారు. ఇవి నకిలీ బెదిరింపులు అయి ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. అయినప్పటికీ సోదాలు కొనసాగుతున్నాయని, ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని పంత్ పేర్కొన్నారు.

బాంబ్ బెదిరింపులు వచ్చిన పాఠశాలలు

1. ఢిల్లీ పబ్లిక్ స్కూల్, వర్తూర్
2. గోపాలన్ ఇంటర్నేషనల్ స్కూల్, మహదేవపుర
3. కొత్త అకాడమీ స్కూల్
4. సెయింట్ విన్సెంట్ పాల్ స్కూల్
5. ఇండియన్ పబ్లిక్ స్కూల్, గోవింద్‌పురా
6. ఎబెనెజర్ ఇంటర్నేషనల్ స్కూల్, ఎలక్ట్రానిక్ సిటీ

# మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక పండుగగా జరపాలి: బి.సి ఇ.ఎఫ్ డిమాండ్



గుంటూరు(ప్రజాపాలన ప్రతినిధి): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మహాత్మ జ్యోతి రావ్ పూలే195వ జయంతి ని ఈ నెల11న అధికారికంగా రాష్ట్ర పండుగ గా ప్రకటించాలనీ బి.సి.ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మేకల సుబ్బారావు ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. గుంటూరు లో రాష్ట్ర అధ్యక్షుడు సాదం సత్యనారాయణ మాట్లాడుతూ అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలన తో పాటు మహిళోద్ధరణ కు పాటు పడ్డారని కావున రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఏప్రిల్11పని దినాన్ని నగదు తో కూడిన సెలవు దినముగా ప్రకటించాలనీ కోరారు.రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శ్రీ పి.వి.రమణయ్య మాట్లాడుతూ జన నేత జగన్ బి.సి ల అభివృద్ధి పాటుపడుతున్నానే పదే పదే చెప్పటం కాదు ,ఆచరణలో చూపి మహనీయులకే ఆదర్శనీయులైన మహాత్మా జ్యోతి రావు పూలే జన్మదినాన్ని "రాష్ట్ర పండుగ' గా ప్రకటించాలనీ కోరారు. వ్యవస్థా అధ్యక్షుడు శ్రీ యం.వి.ప్రసాద్ మాట్లాడుతూ బి.సి ల ఆరాధ్యదైవం శ్రీ జ్యోతి రావ్ పూలే జయంతి ని ప్రభుత్వ సెలవు ప్రటించి "బి.సి పక్షపాతి జగన్న' అనిపిచ్చుకోవాలని విన్నవించుకు న్నారు. రాష్ట్ర కోశాధికారి గుంటుపల్లి శివపూర్ణయ్య మాట్లాడుతూ ప్రపంచమే గర్వించదగిన మహాత్మ జ్యోతి రావ్ పూలే జీవితాన్ని విధ్యార్థులు ఆదర్శంగా ఉండేటందుకు రాష్ట్ర పండుగ గా అధికారపూర్వకంగా ప్రకటించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాసరావు,ఆర్థిక కార్యదర్శి శ్రీనివాసరావు నగర అధ్యక్షుడు వరికల్లు శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షులు కె.శివకుమారి, పద్మావతి, శివ నాగేశ్వరావు, శ్రీనివాసరావు, రమేష్,, కె.నర్సింహారావు, సుబ్బారావు, సాయి,వేంకటేశ్వర్లు ,అప్పలరాజు తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చందన నాగేశ్వర్ పర్యటన..



రాజమహేంద్రవరం రూరల్: ప్రజాపాలన ప్రతినిధి:ఈ పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం ధవళేశ్వరం గ్రామంలో సాయి బాబు గూడి, కొండవెరక, కొత్తపేట, క్వారీ కెనాల్, ఇందిరా కాలనీ, పోలీస్ స్టేషన్ వీధి, వాడ పేట, మెయిన్ రోడ్ ప్రాంతాల్లో స్థానిక నాయకులతో ద్విచక్రవాహనంపై తిరుగుతూ పర్యటన చేశారు. ముందుగా సాయి బాబా గూడి వీధి, క్వారీ కెనాల్ ప్రాంతంలో పర్యటన చేసిన చందన నాగేశ్వర్ గారికి స్థానికులు శానిటేషన్ మరియు డ్రైన్లు గురించి పలు సమస్యలను విన్నవించుకున్నారు. మురుగు కాలువల్లో నీరు ప్రవహించడం లేదని దానికి గల కారణం కాలువలో పేరుకుపోయున్న చెత్త మరియు ప్లాస్టిక్ వస్తువులని, ప్రజలందరూ పంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరి, ఈ సందర్భంగా ఆయన ప్రజలకు ఓ విజ్ఞప్తి చేశారు. మురుగు ప్రవేశించే కాలువలు శుభ్రంగా ఉండటానికి ప్రజలు సహకరించాలని చెత్త మరియు ప్లాస్టిక్ వస్తువులు వేయవద్దని కోరారు. ధవళేశ్వరం గ్రామ పంచాయతీ ఇంఛార్జి బాలరాజు కి చందన నాగేశ్వర్ సమస్యలను వివరించి తక్షణమే ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ పెట్టాలని, డ్రైనలలో సిల్ట్ మరియు చెత్తను తొలగించాలని, ముఖ్యంగా గ్రామ పరిధిలో ఉన్న పాఠశాలల ప్రాంతాల్లో ప్రత్యేకంగా శానిటేషన్ డ్రైవ్ పెట్టి చెత్తను తొలగించాలని ఆదేశించారు. క్వారీ కెనాల్ రోడ్డు వద్ద కల్వర్టును పరిశీలించిన చందన నాగేశ్వర్ ఆక్రమణలను తొలగించి విధంగా చర్యలు చెప్పటాలని,దోమలు నియంత్రణకు ఫోగ్గింగ్ యంత్రములు ద్వారా చర్యలు చేపట్టాలని, వీధి దీపాలను అవసరమున్న చోట తక్షణం ఏర్పాటు చేయాలని, నిరుపయోగంగా ఉన్న బోర్లు ను మరియు కొల్లాయి పైప్లైన్లు ను ప్రజలకు స్థానిక అవసరాలకు తగ్గట్టుగా రిపేర్లు చేయాలని పంచాయితీ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ దండుగుల మరిదయ్య, పంచాయతీ సిబ్బంది, ధవళేశ్వరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## ఆపదలో ఉన్న బాలుని రక్షించిన దిశా పెట్రోలింగ్ మహిళా కానిస్టేబుల్



రాజమహేంద్రవరం రూరల్ (కడియం) ప్రజా పాలన ప్రతినిధి:ఇటీవల ఇంట్లో తల్లి అల్లరి చేయవద్దని మందగించినందుకు అలిగిన ఒక బాలుడు(12 సంవత్సరాల) కోపగించి ఇంట్లో నుంచి బయటకు వచ్చి కాకినాడ నుండి వచ్చి కడియం రైల్వే స్టేషన్ వద్ద రైల్వే ట్రాక్ ను వెంబడించుకుంటూ కంగారుగా, ఏడుస్తూ నడుస్తున్న ఆ బాలుడిని, నిర్మానుష్య ప్రదేశంలో విధులు నిర్వహిస్తున్న కడియం పోలీసు స్టేషన్ కు చెందిన దిశ పెట్రోలింగ్ మహిళా కానిస్టేబుల్ వి.యల్.గంగాభవాని ఆ బాలుడు ఆపదలో ఉన్నాడని గుర్తించి ప్రేమతో, చాకచక్యంగా తన వివరాలను సేకరించి తనను సురక్షితంగా పోలీసు స్టేషన్ కు తీసుకువచ్చి వివరాలు అడగగా తనది కాకినాడ నగరం, రైల్వేస్టేషన్ వద్ద తన ఇల్లు అని చెప్పగా. వెంటనే మహిళా కానిస్టేబుల్ సమయస్ఫూర్తిగా స్పందించి కాకినాడలో ఉంటున్న తన తండ్రికి ఫోన్ చేసి జరిగిన విషయము చెప్పి, రైల్వేస్టేషన్ దగ్గరగా ఉన్న హాస్పటల్ వద్దకు తక్షణమే వెళ్లి వీడియో కాల్ చేయమని సూచించగా,ఆ వీడియో కాల్ ద్వారా ఆ బాలుడు తన ఇంటిని గుర్తించగా, వాళ్ల తల్లిదండ్రులకు విషయం చెప్పి సురక్షితంగా ఆ బాలుడను తండ్రికి అప్పజెప్పడం జరిగింది. దిశ పెట్రోలింగ్ మహిళా కానిస్టేబుల్ వి.యల్. గంగాభవాని చేసిన ఈ మంచి పనికి గాను ఆమె ను తూర్పు గోదావరి జిల్లా ఎస్పి ఐశ్వర్య రస్తోగి అభినందిస్తూ, ప్రశంస పత్రం అందజేశారు.

## 62 సంవత్సరాల 'జీవో' కు నోచుకోక త్రిశంకు స్వర్గంలో ఎయిడెడ్ పాఠశాల గురుదేవులు

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ఎయిడెడ్ విద్యాసంస్థల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి నేటికీ ఎలాంటి దయ కనిపించడం లేదు.అసలు ఈ వ్యవస్థనే మటుమాయం చేయదలిచింది. కారణాంతరాల వల్ల ప్రస్తుతానికి ఆగిపోయింది. అసలు ఎవరూ అడగకుండానే నూతన పి ఆర్ సి ప్రకటనలో ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 62 ఏళ్ల కు పొడిగించడం జరిగింది. అయితే ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.. గతంలో పదవీ విరమణ వయస్సు 58 నుంచి 60 కి పెరిగినప్పుడు ఆ జీవోలో 'ఎయిడెడ్' అనే పదం లేదన్న సాకుతో తక్షణం రిలీవ్ చేశారు. ఆపై అనేక పోరాటాల ఫలితంగా సవరణ జీవో వచ్చింది. తిరిగి నేడు ఇదే పరిస్థితి నెలకొంది. జనవరిలో రిటైర్ అయిన వారిని సాగనంపారు. అలాగే ఫిబ్రవరిలోనూ ఇలాగే జరిగింది. ఇక మార్చి 31న రిటైర్ అయిన వాళ్ళు కొండంత ఆశతో తమ తమ పాఠశాలలకు వచ్చి పాఠాలు చెబుతున్నా , యాజమాన్యాలు మాత్రం రిజిస్టర్ లో సంతకాలు చేయించడం లేదు దీనిపై సీనియర్ జర్నలిస్టు తిమ్మసముద్రం శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాల విద్యార్థుల సంఘ గౌరవ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టికి తీసుకువెళ్లారు. తొలుత ఫ్యాప్టో నేత జోసెఫ్ సుధీర్ బాబు (ఎస్ టి యు) సవరణ జీవో ఫైల్ సీఎం కార్యాలయంలో ఉందన్నారు. ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు మాత్రం జిఓ రావటం ఆలస్యమైనా భయపడాల్సిన అవసరం లేదన్నారు. జనవరి నుంచి రిటైర్ అయిన వారందరికీ 62 ఏళ్ల పొడిగింపు రాగలదంటూ భరోసా ఇచ్చారు.

## రాష్ట్రాన్ని అంధకారప్రదేశ్‌గా మార్చిన జగన్: కాశి



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి : పని చేయడానికి ఉపాధి లేక,తినడానికి ధరల మంట తట్టుకోలేక,కనీసం ఆకలి కడుపుతోనైనా నిద్రపోదామంటే అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నరకం చూపిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ అన్నారు.ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రాన్ని అంధకారప్రదేశ్ గా మార్చిన జగన్మోహనరెడ్డికి పేద,మధగయ తరగతి ప్రజలపై దయలేదని మండిపడ్డారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ధరలు ఆకాశనంటాయని,జగన్ పాలన బాదుడే బాదుడుగా మారిందని పేర్కొన్నారు.ఐదేళ్ళ తెలుగుదేశం పాలనలో పేద,మధ్య తరగతి ప్రజలపై భారం లేకుండా ఒక్కసారి విద్యుత్ ధరలు పెంచలేదని,విద్యుత్ కోతలు లేవని గుర్తు చేశారు.జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన మూడేళ్ళలో ఏడు సార్లు ధరలు పెంచి రూ. 16,611కోట్ల భారాన్ని ప్రజల నెత్తిన పెట్టారని మండిపడ్డారు.విద్యుత్ సంస్థలను తనఖా పెట్టి తెచ్చిన రూ. 26,261 కోట్లను దారి మళ్ళించారని అన్నారు.ప్రజల ఆదాయాన్ని పెంచడం పై దృష్టి సారించకుండా నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెంచడం వలన పేదలు పస్తులుంటున్నారని ధ్వజమెత్తారు.కరోనాతో చితికిపోయిన ప్రజల బ్రతుకులను బాగు చేయాల్సిన ప్రభుత్వం పన్నులతో వీర బాదుడు బాదుతూ ఖజానా నింపుకోవడం సిగ్గుచేటన్నారు.ప్రజల బాగోగులను పట్టించుకోని వైసిపి ప్రజాప్రతినిధులను ప్రజలు తరిమి కొట్టే రోజులు వచ్చేసాయని అన్నారు.విద్యుత్ చార్జీలు, నిత్యావసరాల ధరలు దిగి రావాలంటే జగన్మోహనరెడ్డిని గద్దె దించాలని,దీనిపై ప్రజల పక్షాన తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.

## ఎండుతున్న పంటలు.. ఆందోళనలో రైతులు

రాజు పాలెం ప్రజాపాలన :ఆయకట్టు పరిధిలో సాగర్ కుడి కాలువ నీరు గత పది రోజులుగా ఆగిపోవడంతో ఎండ తీవ్రత విపరీతంగా పెరిగిపోవడం వల్ల పంట పొలాలు ఎండిపోతున్నాయి. దీనికితోడు తీవ్రమైన విద్యుత్ కోతలతో మోటార్లు పనిచేయకపోవడం వల్ల నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. పొట్ట దశలో ఉన్న వరి మొక్కజొన్న వేరుశనగ పంటలు రాజుపాలెం మండలంలో మొత్తం పాలు పోసుకునే దశలో ఉన్నాయి ఇవన్నీ ఇదే పరిస్థితి కొనసాగితే దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. రైతు ప్రభుత్వం అని చెప్పుకొనే జగన్మోహన్ రెడ్డి విద్యుత్ కోతలు తగ్గిచి రైతులకు 9 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని అలాగే నాగార్జున సాగర్ కుడి కాలువ నీటిని ఏప్రిల్ నెల ఆఖరు వరకు పొడిగించాలనిరైతులు కోరుతున్నారు. ఇదే కాకుండా పశుగ్రాసం కోసం గేదెలు ఆవులు మేత ఉపయోగించే పశుగ్రాస క్షేత్రాలు కూడా ఎండిపోతున్నాయి దీని వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున విద్యుత్ కోతలు ఎత్తివేసి నాగార్జునసాగర్ నీటిని సరఫరా చేయాలని రైతులను ఆదుకోవాలని రైతులు ఆందోళన చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగేతే ఆత్మహత్యలే మిగులుతాయి అని రైతులు వాపోయారు. కార్యక్రమంలో గోగుల అంజయ్య, నల్లమోతుల శ్రీనివాసరావు (వాసు), గంగారపు రామలక్ష్మణ రావు, సులగా వెంకట అప్పారావు, పల్లపాటి పెద్దిరాజు,నర్రా ఆంజనేయులు,మాగంటి వీరస్వామి, రైతులు పాల్గున్నారు.

## మేరీ స్టెల్లా కళాశాలలో ప్లేస్మెంట్ డ్రైవ్

విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి నగరంలోని మేరీ స్టెల్లా కళాశాలలో నిర్వహించిన ప్లేస్మెంట్ డ్రైవ్ లో 163 మంది విద్యార్థినులు ఇన్ఫోసిస్, విప్రో, జి పేక్టర్ ,లక్ష్య సాఫ్ట్ వేర్, హెచ్ డి ఎఫ్ సి, బ్రైట్ స్టార్, న్యూ విజన్ కంపెనీలు నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ లో అర్హత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ జసింతా క్వాడ్రెస్ తెలిపారు.విద్యావకాశాలతో పాటు ఉపాధి అవకాశాల కల్పన కోసం తమ కళాశాల కృషి చేస్తుంది అని ఈ కారణంగానే 163 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ వైస్ ప్రిన్సిపల్ కె అనూహ్య, డాక్టర్ సిస్టర్ ఇన్నాసియా, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ జి మాలతి, మరియు ఎంపికైన విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరం నగరానికి తొలిసారి విచ్చేసిన మునిసిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్ కి రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు



రాజమహేంద్రవరం సిటీ: ప్రజాపాలన ప్రతినిధి: నూతనంగా జిల్లాల ఏర్పాటు కాబడిన తరువాత రాజమహేంద్రవరం నగరానికి తొలిసారి విచ్చేసిన మునిసిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్, ఐఏఎస్.ని రుడా చైర్ పర్సన్ శ్రీమతి మేడపాటి షర్మిళ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జ్ లు, వై ఎస్ ఆర్ సి పి వివిధ విభాగాల నాయకులతో కలిసి కమిషనర్ కె.దినేష్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.రాజమహేంద్రవరం - 1 రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరం అభివృద్ధి కై మీకు మా వైయస్సార్ సిపి నాయకులము అందరము మీకు అభివృద్ధి పథంలో మీకు మేము ఎప్పుడు తోడు ఉంటామని చెప్పారు. మా మాజీ కార్పొరేటర్లు, మా ఇంచార్జ్ లు, వారి వారి వార్డులో ఏ పని తీసుకువచ్చిన వారికీ సహకరించవలిసినదిగా కోరారు. రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో ఎలా నడిపిస్తున్నారో అలా రాజమహేంద్రవరాన్ని ముందుకు తీసుకువెళ్లాలని చెప్పారు అనంతరం మాజీ కార్పొరేటర్లు లను, ఇంచార్జ్ లను పేరు పేరున కమిషనర్ కి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మినరల్ డైరెక్టర్ మార్తి లక్ష్మి , మాజీ కార్పొరేటర్లు గుత్తుల మురళీధర్, బాపన సుధారాణి, అనసూరి పద్మలత, బెజవాడ రాజ్ కుమార్, దాసి వెంకటరావు, గుదె రఘు నరేష్, పెంకె సురేష్, వార్డు ఇంచార్జ్ లు షైక్ హసినా, బళ్ల శ్రీను, కోరుమిల్లి స్వరూప్, కొయ్యాన పెద్దిరాజు, ఎం.డి. గౌస్ (రఫీ) , మేడిబోయిన సునిల్ కుమార్ , చవ్వాకుల సుబ్రహమణ్యం , బూడిద శరత్ కుమార్, దుర్వాసుల సత్యనారాయణ, పవన్ నాయుడు, వైయస్సార్ సి పి ముఖ్య నాయకులు దాసి కిరణ్ , ముమ్మిడి వీరబాబు, కార్తీక్ సింగంపల్లి, స్వర్ణ కుమార్, షైక్ షరీఫ్,జి.నాని అందరు కమిషనర్ కి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జగనన్న వసతి దీవెన రెండో విడత నిధుల విడుదల




నరసరావుపేట.ఏప్రిల్ 8(ప్రజాపాలన ప్రతినిధి) :లిపల్నాడు జిల్లాకు మంజూరైన రూ. 49,74, 65,000 చెక్కును విడుదల చేసిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , జేసి శ్యామ్ ప్రసాద్ .నరసరావుపేట:జగనన్న వసతి దీవెన రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా కలెక్టరేట్ లో కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన వర్చువల్ సమావేశంలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.లిపల్నాడు జిల్లాకు మంజూరైన రూ. 49,74,65,000 చెక్కును విద్యార్థులు, వారి తల్లులకు అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు మాట్లాడుతూ.. ఏ తల్లి తన బిడ్డలను చదివించడానికి కష్టడకూడదనే ఉద్దేశంతో గౌరవ సీఎం గారు జగనన్న వసతి దీవెన పథకాన్ని తీసుకువచ్చారని.. చదువుపై పెట్టే పెట్టుబడి ఎప్పటికీ వృథా కాదు అనే సీఎం మాటను ఉటంకించారు. హాస్టల్లో చదువుకునే వారు భోజనం పరంగా ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో ఇవాళ జగన్ వసతి దీవెన తీసుకురావడమే కాకుండా.. ఆ డబ్బులను నేరుగా తల్లుల అకౌంట్లో వేయడం గొప్ప విషయం అన్నారు.కార్యక్రమంలో నరసరావుపేట జెడ్పీటీసీ చిట్టిబాబు , లింగంగుంట్ల మాజీ సర్పంచ్ పొన్నపాటి విజయ్ , పలు శాఖల అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట.ఏప్రిల్ 8 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసరావుపేట పట్టణంలోని లింగంగుంట్ల ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన డాక్టర్ల సన్మాన కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. పల్నాడు జిల్లాగా ఏర్పడిన తర్వాత.. ఏరియా ఆస్పత్రిలో పని చేసిన కొందరు డాక్టర్లు జిల్లా ఆసుపత్రితో పాటు.. చుట్టుపక్కల ప్రాంతాలకు పదోన్నతుల్లో భాగంగా వెళ్తున్నారు. ఈ క్రమంలో నరసరావుపేట ఏరియా ఆస్పత్రిలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన వారికి శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.లిఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటైన పల్నాడు జిల్లా కేంద్రంలో డాక్టర్లగా వచ్చిన వారు జిల్లా ప్రజలకు సేవలు అందించడంలో వెనకాడోద్దు అని సూచించారు. లింగంగుంట్ల ఆసుపత్రి ఇప్పుడు జిల్లా ఆసుపత్రి అవ్వనున్న నేపథ్యంలో ఎలాంటి సదుపాయాలు కావాలన్న సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. హాస్పిటల్ కోసం ఇచ్చిన పరికరాలు చెడగొట్టే పనులు సిబ్బంది చేయవద్దు అని సూచించారు. ప్రజలకు ఆరోగ్యం బాగాలేకపోతే ప్రభుత్వ ఆసుపత్రికే రావాలని.. ఆ విధంగా అందరం పని చేయాలని కోరారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వైద్యులకు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ మంత్రు నాయక్ , డాక్టర్ శేషి రెడ్డి , డా. కామిరెడ్డి శ్రీనివాస రెడ్డి .. డా.టీ శ్రీనివాస రావు , డా. చైతన్య , డా. సుజాత , డా. లక్ష్మణ రావు , ఎంపీపీ మూరబోయిన శ్రీనివాస రావు , జెడ్పీటీసీ చిట్టిబాబు , వీఎస్పీ సాంబ , గుండాల వెంకటేష్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రముఖ బుద్ధిష్ట్, సేవారత్న చిరివేళ్ల రాఘవరావు కన్నుమూత



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : అంబేద్కరిజమే ఊపిరిగా, అంబేద్కర్ నామమే శ్వాసగా జీవించి, అంబేద్కర్ భావజాలాన్ని ఊరూరా ప్రచారం చేసిన ఆ గొంతు మూగబోయింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ బుద్ధిష్ట్, సేవారత్న చిరివేళ్ల రాఘవరావు (76) గారు గుండపోటుతో కన్నుమూశారు. గురువారం సాయంత్రం మైల్డ్ స్ట్రోక్ వచ్చి బీపీ డౌన్ అవడంతో తొలుత చల్లపల్లిలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం విజయవాడలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా వెంటిలేటర్ మీద చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 8 గంటలకు తుది శ్వాస విడిచారు. చిరివేళ్లకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన భౌతిక కాయాన్ని మోపిదేవి వికలాంగ కాలనీలోని ఆయన స్వగృహం వద్ద అభిమానుల సందర్శనార్థం ఉంచారు. శనివారం ఉదయం 9 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, | Rs 1,000/- |
| 2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, | Rs 1,000/- |
| 3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ | Rs 1,000/- |
| 4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ | Rs 2,000/- |
| 5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి | Rs 50,000/- |
| 6. గూడూరు సీతామహాలక్ష్మి , PARS ఏపీ స్టేట్ ఇంచార్జ్ &CWC మెంబర్ అఖిల భారత అవయవ శరీర దాతల సంఘం వ్యవస్థపకురాలు, SPECT చైర్మన్. | Rs 1,00,000/- |
| 7.మండపాటి పరమనందకుమార్, అంబేద్కర్‌సేవ సమాజం. | Rs 2,000/- |
| 8.బండి ప్రేమ కుమారి, బాపట్ల | Rs 1,000/- |
| 9.నాగేంద్ర నాయక్, PARS కడప,రాజంపేట ఇంజనీర్స్ విభాగం సెక్రటరీ | Rs 1,000/- |
| 10.సీలం విద్యాసాగర్, సెక్రెటరీ & కారెస్పాండెంట్ ఎస్టీ మార్క్స్ లూథరన్ జూనియర్ కాలేజ్ చీరాల | Rs 1,000/- |
| 11.కాగిత సుందర దాస్ టీచర్ స్నేహ క్లబ్ ప్రెసిడెంట్ | Rs 1,000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 09, ఏప్రిల్ 2022

## అసైన్‌మెంట్ భూములపై ప్రభుత్వ పంజా!

నిరుపేదలకు పంచిన అసైన్‌మెంట్ భూములను ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు మొదలుపెట్టాయి. భూములు అన్యాక్రాంతమవుతున్నాయనే నెపంతోను, పట్టాదారులు ఆ భూములను వ్యవసాయేతర పనులకి వాడుతున్నారనే అభియోగాలతోను వాటిని ప్రభుత్వ ఖాతాలో జమ వేసుకొని, వేలం వేసి, నిధులను సమకూర్చుకోవాలని చూస్తున్నాయి. కొన్నిచోట్ల సంపన్నులు అసైన్డ్ భూములను కొనుగోలు చేసారు. వాటిని రెగ్యులరైజ్ చేసుకునేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. దీనివల్ల ఇటు ప్రభుత్వానికి, సంపన్నులకు లాభం చేకూరుతుంది. అసైన్‌మెంట్ భూమిపై హక్కును ప్రభుత్వం తన దగ్గరే ఉంచుకొని, పట్టా సర్టిఫికెట్‌లో 'అనుభవించే అర్హత' మాత్రమే ఇస్తుంది. ఆ భూమిని పట్టా పొందిన వ్యక్తి, అతని వారసులు వంశపారంపర్యంగా దానిని అనుభవించవచ్చు. కానీ ఏ రకమైన భూమి బదలాయింపు గానీ, భూమి స్వభావాన్ని మార్చడం గానీ చేయకూడదు. వ్యవసాయేతర భూమిగా మార్చకూడదు. అమ్మటం, కొనటం రెండూ చెల్లవు. పట్టా సర్టిఫికెట్టుకు తెలంగాణ ప్రాంతమైతే 'డి ఫారం', ఆంధ్ర, రాయలసీమల్లో అయితే 'డికెటి' సర్టిఫికెట్ ఇచ్చారు. ఈ సర్టిఫికెట్ జారీ చేసే ముందు భూమి స్వభావం, అతను వాస్తవ సాగుదారా కాదా, అతని సామాజికార్థిక స్థితిగతులేమిటన్నవి అంచనావేస్తారు. మండలంలోని ఒక గ్రామంలో కొందరికి అసైన్‌మెంట్ పట్టాలు ఇవ్వాలంటే ఎవరూ స్వయంగా నిర్ణయం తీసుకునే వెసులుబాటు లేదు. కేవలం రెవెన్యూ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధుల ప్రమేయంతో ఈ ప్రక్రియ జరిగేది. పట్టా ఎవరికి ఇవ్వాలి, ఎంత ఇవ్వాలి అన్నది కలిసి నిర్ణయించి ఆమోదించేవారు. అసైన్‌మెంటు రిజిస్టరులో అర్హత పొందినవారి పేర్లను నమోదు చేసి, అందరి ఆమోదం పొందిన వారికి అసైన్‌మెంటు పట్టా జారీ చేసేవారు. ఇదంతా ఒక సంక్షేమ కార్యంలా ఉండేది. ఇలాగే మండల వారీగా జిల్లాల వారీగా రాష్ట్రం మొత్తంగా జరిగేది. ఇలా వ్యవసాయ వృత్తిదారులు, వ్యవసాయ ఆధారిత కుటుంబాలు జీవనోపాధిని పొందడం ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు 2013 వరకు కొనసాగింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత ఒక్కసారి కూడా అసైన్‌మెంటు కమిటీలు కూర్చోలేదు. ఎవరికీ ఎకరం అసైన్‌మెంట్ పట్టా సర్టిఫికెట్ ఇవ్వలేదు. 1951 నుంచి 2014 చివరి వరకు అంటే భూ పంపిణీ మొదటి విడత, రెండవ విడత, ఏడవ విడత అంటూ కాంగ్రెసు ప్రభుత్వం జారీ చేసేనాటికి ఉమ్మడి రాష్ట్రంలో పంపిణీ చేసిన భూమి మొత్తం అరవై మూడు లక్షల ఎకరాలు. తెలంగాణలో ముప్పై లక్షల ఎకరాలు, ఆంధ్ర రాయలసీమల్లో దాదాపుగా ముప్పై మూడు లక్షల ఎకరాలు పంపకాలు జరిగాయి. ఇంతటి ఉన్నతమైన కార్యాచరణకు చట్టం లేదు. ఎప్పుడో తయారు కాబడిన కార్యనిర్వాహక ఆదేశాలు మాత్రమే ఉన్నాయి. 2001 వరకు ఉన్న సమాచారం ప్రకారం ఉభయ రాష్ట్రాల్లో 42,45,607 ఎకరాల బంజరు భూమి, 1,26,007 ఎకరాల భూదాన భూమి, మిగులు సీలింగ్ 5,82,319... ఇలా మొత్తంగా 50 లక్షల ఎకరాల వరకు, తర్వాతి పన్నెండేళ్లలో దాదాపుగా పది పన్నెండు లక్షల ఎకరాల వరకు, తహశీల్దారు ప్రొసీడింగ్స్ ద్వారా విడిగా పట్టాలు ఇచ్చారు. రాను రాను భూమి విలువ పెరిగిపోవడం, ఖాళీ భూముల విస్తీర్ణం తగ్గిపోవడం, ప్రభుత్వాలకు ఇతరత్రా అవసరాలు పెరగటంతో ఈ భూ పంపిణీ ప్రక్రియ మందగించింది. అంతేగాక, అసైన్‌మెంటు పట్టాదారులు ఈ భూములను అమ్ముకోవడం, బదలాయించడం, రూపాన్ని మార్చడం జరుగుతూ వచ్చింది. వాటి స్థానంలో బోగస్ పట్టా సర్టిఫికెట్లు వచ్చాయి. పట్టా ఒకరి పేరున ఉంటుంది, పట్టా సర్టిఫికెటు మీద ఇతరుల ఫోటో ఉంటుంది. వాస్తవ సాగుదారు ఎవరనేది కనుక్కునే పరిస్థితి లేదు. ఈ ఒడుదుడుకులే కాకుండా ఎన్నో ఎకరాలు రిజిస్ట్రారు దగ్గర లావాదేవీలతోపాటు అడంగల్, పహాణీలలో మార్పులు జరిగిపోయాయి. దీనికి కారణం ఒక చట్టంగా రూపుదిద్దుకోకపోవడమే. ఎంత లేదన్నా నలభైశాతం అసైన్‌మెంటు భూములు అన్యాక్రాంతమయ్యాయి. అతితక్కువగా ఇరవై శాతం అనుకున్నా పన్నెండు లక్షల ఎకరాలు ఖచ్చితంగా అన్యాక్రాంతమయ్యాయి. ఇదంతా దృష్టిలో ఉంచుకొని, చాలా సంవత్సరాల క్రితం, అంటే జనవరి 21, 1977లో, అసైన్‌మెంటు భూముల అన్యాక్రాంత నిషేధ చట్టం వచ్చింది (చట్టం 1/77). ఈ చట్టం ప్రకారం అసైన్‌మెంటు భూములను కొన్నా, అమ్మినా చెల్లదు. పై చట్టంతో అన్యాక్రాంతం అనే పదానికి విస్తృతమైన అర్థాన్ని ఇచ్చారు. అమ్మినా, కొన్నా భూమిని స్వాధీనం చేసుకొని అదే పట్టాదారుకు లేదా అతని వారసులకు తిరిగి అప్పగించాలి. ఆ భూమిని కొన్న వ్యక్తికి రెండువేల రూపాయల జరిమానా లేదా ఆరు నెలలు జైలు శిక్ష విధించవచ్చు లేదా రెండు శిక్షలనూ వేయవచ్చును. కానీ, గత నలభై తొమ్మిదేళ్ళుగా ఈ చట్టం ఎక్కడా అమలయ్యింది లేదు. ఏ ఉద్యమాలు జరగలేదు, ఏ వామపక్షీయులు అడగలేదు. కనీసం తహశీల్దారు వద్ద వివరాలు సేకరించి ఉల్లంఘనలపై చర్య తీసుకొమ్మని ఎవ్వరూ డిమాండ్ చేయలేదు. ఒక్క ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే ఇరవై అయిదు వేల ఎకరాల అసైన్‌మెంటు భూములు అన్యాక్రాంతం అయినట్లు ప్రభుత్వం ప్రకటించింది. 1969 నుంచి 2014 వరకు అసైన్ చేసిన బంజరు, భూదాన, మిగులు సీలింగ్ భూములన్నీ కలిపి కేవలం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే 1,50,000 మంది అసైన్‌మెంటు పట్టాలు పొంది ఉన్నారు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా భూములు 'బంగారు గనులు'. అందుకనే ముందుగా తెలంగాణ రాష్ట్రంలో పాత రంగారెడ్డి జిల్లాలో కొని దాచుకున్న పెద్దవాళ్ళందరి భూములను కాపాడేందుకు, రెగ్యులరైజ్ చేయాలనుకునే గ్రామాలను, అసైన్‌మెంటు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని అంతా అనుకుంటున్నారు. ఇలా స్వాధీనం చేసుకున్న భూములను ప్రభుత్వం తన భూములుగా ప్రకటించుకుంటున్నది. అసలు అసైనీలు ఎంత మొత్తుకున్నా ఎక్కడా చెప్పుకోవడానికి ఆస్కారం లేదు. సాధారణ పౌరుడు అసైన్‌మెంటు కండిషన్స్ ఉల్లంఘిస్తే శిక్ష ఉంటుందని చట్టం 1/77 చెపుతుంది. కాని ఇక్కడ భూమిని అన్యాక్రాంతం చేస్తున్నది స్వయంగా ప్రభుత్వమే కదా! పూట గడవని రైతు తప్పుకు శిక్ష ఉంటుంది. మరి అసైన్‌మెంటు భూములను బహిరంగంగా వేలం వేయాలనుకుంటున్న ప్రభుత్వ పెద్దల వైఖరికి ఏ శిక్ష విధించాలి? ప్రజా సంఘాలవాళ్ళు, హక్కుల సంఘాల వాళ్ళు, సామాజిక కార్యకర్తలు, న్యాయవాదులు అంతా కలిసి ఈ అన్యాయమైన ప్రక్రియను ఆపమని కోరుదాం. పేదల భూముల వేలాన్ని అడ్డుకుందాం.

# నాయకులు నేర్చుకోని రాజనీతి

'వ్యక్తికి బహువచనం శక్తి' అనడం ఎంత సబబుగా ఉన్నా కొన్ని సందర్భాలలో ఆ శక్తి స్వీయ విధ్వంసకారి కావడం కద్దు. వాఘా సరిహద్దుకు ఆవల, ఈవల రాజకీయ రంగంలోకి ప్రవేశించి రాణకెక్కిన క్రికెట్ హీరోల ఉత్థానపతనాలే అందుకొక నిదర్శనం. పాకిస్థాన్‌లో ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ పార్లమెంటరీ మెజారిటీని కోల్పోగానే పదవి నుంచి నిష్క్రమించడం అనివార్యమయింది. మన పంజాబ్‌లో నవ్‌జోత్ సింగ్ సిద్ధూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పరాజయంతో ఆయనకీ అగత్యమేర్పడింది. పాకిస్థాన్, పంజాబ్ రాజకీయ సందర్భాలు పూర్తిగా విభిన్నమైనవి. అయితే ఇమ్రాన్, సిద్ధూల ప్రభవ ప్రాభవాలు, పతన పూర్వాపరాల మధ్య పోలికలు కొట్టొచ్చినట్టుగా కన్పిస్తాయి. మరింత విశేషమేమిటంటే క్రీడా క్షేత్రం పరిధిని దాటి ప్రజా జీవితంలో తమ విశిష్టతను సుప్రతిష్ఠితం చేసేందుకు ఆరాటపడేవారికి ఖాన్ సాహెబ్, సర్దార్జీల రాజకీయ అనుభవాలు విలువైన పాఠాలు చెబుతున్నాయి. తొలుత ఇమ్రాన్ ఖాన్ కథ చూద్దాం. ఆయన 2018లో పాకిస్థాన్ ప్రధానమంత్రి అయ్యారు. అపూర్వ జనసమ్మోహితుడు. ప్రత్యేకించి యువతరానికి సమున్నత స్ఫూర్తి. దశాబ్దాలుగా దేశ పాలనపై పెత్తనం చెలాయిస్తున్న కులీన కుటుంబాల, అవినీతిపరులైన అధికార గణం ప్రాబల్యాన్ని అంతమొందించి, 'నయా పాకిస్థాన్'ను నిర్మించేందుకు సంకల్పించిన సచ్చరిత్రుడు. సంప్రదాయ రాజకీయవేత్తలపై భ్రమలు కోల్పోయిన పాకిస్థాన్ ప్రజలు ఆయన వాగ్దానాన్ని విశ్వసించారు. తాము నిరీక్షిస్తున్న పాకిస్థాన్‌ను నిజం చేయగల నిస్వార్థ నేతగా ఇమ్రాన్ ఖాన్ పట్ల గౌరవాదరాలు వ్యక్తం చేశారు. సర్వ శక్తిమంతమైన పాకిస్థాన్ సైన్యం 'ఎంచుకొన్న నాయకుడు' అన్న నమ్మకం ప్రజల్లో పాదుకోవడం కూడా ఇమ్రాన్‌కు సకల పరిస్థితులను సుగమం చేసింది. ప్రజలు కోరుకొంటున్న ఇమ్రాన్‌ను అందలమెక్కిస్తే అధికార వ్యవస్థపై తమ నియంత్రణను మరింతగా బిగించవచ్చని సైనికాధికారులూ భావించారు. ఇంకేం కావాలి? పాకిస్థాన్ అధికార చదరంగంలో తిరుగులేని విజయ సూత్రం ప్రజల సుహృద్భావం, సైన్యం మద్దతు సమ్మిళితమే కాదూ? సరే, సిద్ధూ సర్దార్ విషయానికి వద్దాం. కాంగ్రెస్ పార్టీ ప్రథమ కుటుంబ సంపూర్ణ సహాయ సహకారాల ఆలంబనతో పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సారథ్యాన్ని సిద్ధూ చేపట్టారు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉన్న అనుభవజ్ఞుడైన రాజకీయ దురంధరుడినే గెంటివేసిన మూడు వర్గాల, ముప్పై మూడు ముఠాల పంజాబ్ పీసీసీలో నిర్ణయాత్మక పాత్ర సిద్ధూ సొంతమనే భరోసా కల్పించారు. సకల వేళల్లోనూ, సమస్త సందర్భాలలోనూ గాంధీలు వెన్నంటి ఉంటారనే భావనకు ప్రాచుర్యం కల్పించారు. ఆయన పదోన్నతికి సమ్మతి, సహేతుకత సమకూర్చేందుకు ప్రియాంక గాంధీ వాద్రాతో సంభాషిస్తున్న సిద్ధూ ఫోటోను విస్తృతంగా ప్రచారంలో పెట్టారు. ఇమ్రాన్ వలే, సిద్ధూ కూడా వ్యవస్థ వ్యతిరేకి. పెత్తందారులను నిలదీసిన సాహసికుడు. యథాతథ వాదం ఆయన స్వభావ విరుద్ధం. కుటుంబ కేంద్రిత,



ధనాఢ్య రాజకీయాలను సవాల్ చేసిన ధీరుడు. మరీ ముఖ్యంగా జనాకర్షకుడు. పంజాబ్ భావి పాలకుడుగా ఇంటా బయటా వెలుగొందారు. కొద్ది నెలల క్రితం వరకూ ఎవరూ ఆపలేని, నిలువరించలేని విధంగా ఆయన పురోగమన ప్రస్థానం సాగింది. ఖాన్ సాహెబ్, సిద్ధూ సర్దార్ ఇరువురూ తమ రాజకీయాలకొక విలక్షణతను సంతరించారు. ప్రజలను అవినీతి నిర్మూలనా సంకల్పబద్ధులను చేశారు. మరి ఈ నాయక ద్వయం తాము ప్రేరేపించిన స్వప్నాలను సాకారం చేయలేదేమి? చేసిన వాగ్దానాలకు ఆచరణలో పరిపూర్ణత కల్పించలేదేమి? ఈ కీలక కర్తవ్యాలలో వారు ఎందుకు విఫలమయ్యారు? క్రికెట్ క్రీడా క్షేత్రానికి పూర్తిగా భిన్నమైన రంగంలో వ్యవహరించవలసి రావడమే అన్నది ఆ ప్రశ్నకు సంక్షిప్త సమాధానం. ముందుగా నిర్ణయించిన సూత్రాల ప్రకారం ఎవరైనా రాజకీయాలు నిర్వహించగలరా? అవును, రాజకీయ కార్యాచరణ పూర్తిగా, సంపూర్తిగా ఒక భిన్నమైన ఆట. రాజకీయవేత్తలు వినా అక్కడ అన్యులకు స్థానముండదు. క్రికెట్‌లో ఒక కెప్టెన్ లేదా స్టార్ క్రీడాకారుడు తన వ్యక్తిగత ప్రతిభాపాటవాలతో జట్టు విజయానికి అనితర సాధ్యంగా తోడ్పడగలడు. రాజకీయాలు క్రికెట్ కంటే జటిలమైనవి. రాజకీయ రంగంలో ఉండే వ్యక్తులు ఏకకాలంలో అనేక పనులు నిర్వర్తించవలసి ఉంటుంది. వివిధ పాత్రలు పోషించవలసి ఉంటుంది. భిన్న సమూహాల మధ్య స్నేహ వారధులు నిర్మించవలసి ఉంటుంది. సమష్టి శక్తిని ఇతోధికం చేయవలసి ఉంటుంది.. సంస్థాగత సామర్థ్యాలను పటిష్ఠపరచాలి. కేవలం వ్యక్తిగత అహాలను, ఉన్నతస్థితికి ఎదగాలనే గుప్త ఆకాంక్షను సంతృప్తిపరచుకోవడానికే పరిమితమయితే రాజకీయ విజయాలు మృగతృష్ణలే అవుతాయి. ఇమ్రాన్ ఖాన్, నవ్‌జోత్ సింగ్ సిద్ధూలిరువురూ ఒక విధంగా డొనాల్డ్ ట్రంప్ విధ్వంసకర రాజకీయ పాఠశాల పూర్వ విద్యార్థులు.. మహా ఆకర్షణీయమైన నేతలు. ఈ నాయకులు ఒక సంస్థ పట్ల చూపే విధేయత కంటే స్వార్థపర స్వప్రయోజనాలను నెరవేర్చుకునే విషయంలో తరచూ ప్రదర్శించే నిబద్ధతే ఘనమైనది! ఇమ్రాన్ తన రాజకీయ పక్షం తెహ్రీక్ -ఎ- ఇన్సాఫ్ 1996లో నెలకొల్పారు. పుట్టింది మొదలు అధినేత ఆరాధనకు పర్యాయపదంగా భాసిల్లిన రాజకీయ పక్షమది. నిజమే, క్రికెట్‌లో ఇమ్రాన్ ఒక ఐకాన్. క్రికెట్ అంటే వెర్రి అభిమానం చూపే పాకిస్థాన్‌కు తొలి, ఏకైక ప్రపంచ కప్ సాధించిన అద్వితీయ ఆటగాడు. క్రికెట్ క్రీడా జీవితం నుంచి విరమించుకున్న తరువాత దాతృత్వ కార్యకలాపాలకు ఆయన అంకితమయ్యారు. మాతృమూర్తి స్మారకార్థం అత్యాధునిక కేన్సర్ ఆసుపత్రిని అభివృద్ధిపరచిన వదాన్యుడు. ఇమ్రాన్ తనను తాను దైవ ప్రేరిత నాయకుడుగా భావించుకున్నారు. దైవమిచ్చిన నాయకుడుగా పాకిస్థాన్ ప్రజలు ఆయన్ని భావించారు. కాలం చెల్లిన సంప్రదాయాల భారం ఏమాత్రం లేకుండా సంక్షుభిత రాజకీయాల నుంచి పాకిస్థాన్‌ను గట్టెక్కించి, ఉద్ధరించగల సమర్థుడినని తనకుతానే ఆయన విశ్వసించారు. ఒక క్రికెటర్‌గా గానీ, ఒక రాజకీయవేత్తగా గానీ సిద్ధూ స్థాయి ఇమ్రాన్‌తో పోల్చడానికి వీలులేనిది. పలు సంవత్సరాల పాటు అనేకవ్యయ ప్రయాసలకు ఓర్చి తన పార్టీని ఇమ్రాన్ అభివృద్ధిపరచుకున్నారు. భారతీయ జనతా పార్టీ నుంచి భారత జాతీయ కాంగ్రెస్ లోకి ప్రవేశించిన నేత సిద్ధూ. అయితేనేమి, ఈ నిత్య వాగాడంబరుని స్వీయ భావన అతిశయితకు పరాకాష్ఠ. తానొక అవతార పురుషుడినని ఆయన దాదాపుగా భావిస్తారు. పాంచాల భూమికి పట్టిన దుస్థితిని తొలగించి పంజాబ్‌కు ఒక మెరుగైన భవిష్యత్‌ను నిర్మించే బాధ్యతను భగవంతుడు తనకు అప్పగించాడని సిద్ధూ విశ్వసించారు. తన అనేకానేక ప్రసంగాలు, ఇంటర్వ్యూలలో అయన తన ఈ అతిశయితను నిరాలంకారంగా వ్యక్తం చేశారు. సిద్ధూ కాంగ్రెస్ నాయకుడు. అయితే కాంగ్రెస్ పార్టీ అనేది ఆయనకు అప్రధానమైనది. ఆ పార్టీలోని మూడు వర్గాలు, ముప్పై మూడు ముఠాలకు తాను అతీతుడినని ఆయన భావించారు. ముఖ్యమంత్రిని సైతం ఆయన ఖాతరు చేయలేదు. పంజాబ్ అంతిమ రక్షకుడిని తానేనని ఆయన అహంకరించారు. వయస్సు పైబడుతున్న ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ నాయకత్వంపై తిరుగుబాటు ధ్వజాన్ని సిద్ధూ విజయవంతంగా ఎగురవేశారు. భగవంతుడు తనకు నిర్దేశించిన కాలం ఆసన్నమయిందని ఆయన పరిపూర్ణంగా నమ్మారు. ప్రజాస్వామ్యం ఒక సమష్టి పాలనా విధానం. నాయకుల వైయక్తిక విధానాలకు విధిగా పరిమితులు ఉంటాయి. ఉండి తీరాలి. ఈ సత్యాన్ని గుర్తించడంలో పాకిస్థాన్‌లో ఇమ్రాన్ ఖాన్, పంజాబ్‌లో సిద్ధూ విఫలమయ్యారు. ఇదే వారు చేసిన పొరపాటు. సంస్థాగత బంధాల కంటే వ్యష్టి వాదానికి ప్రాధాన్యమిచ్చారు. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ కూడా ఇదే తప్పు చేశారు. అధ్యక్ష ఎన్నికల తీర్పును తిరస్కరించమని ప్రజలను ట్రంప్ రెచ్చగొట్టారు. తద్వారా అమెరికా ప్రజాస్వామిక కోవెల కేపిటల్ హిల్‌పై హింసాత్మక అరాచకాన్ని సృష్టించారు. ఇమ్రాన్ ఖాన్ సైతం తనను పదవీచ్యుతిడ్ని చేసేందుకు 'విదేశీ కుట్ర' జరిగిందని, దానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయాలని పాకిస్థాన్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యమంత్రి పదవిలో తనను నియమించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తికి గురైన సిద్ధూ అసెంబ్లీ ఎన్నికలు వచ్చేంతవరకు తన డిమాండ్లను నెరవేర్చని పక్షంలో పిసిసి అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తానని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని బెదిరిస్తూనే ఉన్నారు. తమకు అన్యాయం జరిగిందని ఆరోపించే క్రమంలో ఈ ముగ్గురు నాయకులూ తమను తామే వంచించుకున్నారని చెప్పక తప్పదు. వెనక్కి వెళ్లలేని, భిన్నంగా ఆలోచించలేని పరిస్థితిని కల్పించుకున్నారు. తనకు విజయావకాశాలు ఏమాత్రం లేని అమెరికా అధ్యక్ష పదవీ ఎన్నికలో తొలిసారి ట్రంప్ విజయం సాధించిన మాట నిజమే. అయితే రిపబ్లికన్ పార్టీ సంస్థాగత మద్దతు లేకుండా ఆయన ఈ విజయాన్ని సాధించగలిగేవారేనా? పాకిస్థాన్ ప్రజలకు తాను ఆరాధ్యనీయుడేకావచ్చు గానీ దేశ రాజకీయ వ్యవహారాల అంతిమ నిర్ణేత అయిన సైన్యం నిర్దేశాలను పాటించి తీరడంపైనే తన మనుగడ ఆధారపడి ఉందనే సత్యాన్ని ఇమ్రాన్ విస్మరించారు. తన భవిష్యత్తు పూర్తిగా కాంగ్రెస్ పార్టీతో ముడివడి ఉందన్న సత్యాన్ని సిద్ధూ పూర్తిగా మరచిపోయారు. ఈ వాస్తవాలు చెబుతున్నదేమిటి? వ్యక్తి కేంద్రిత, వ్యక్తి ఆధారిత రాజకీయాలకు పరిమితులు ఉన్నాయి. ఈ సత్యాన్ని మనం గుర్తించి తీరాలి. నాయకుల వ్యక్తిగత ఆకర్షణలపై ఆధారపడి ప్రజాస్వామిక నిరోధ సమతౌల్యాలను అలక్ష్యం చేస్తున్న రాజకీయాలను అదుపులో ఉంచితీరాలి. ప్రజాకర్షక నాయకుల ఉత్థానంతో రాజకీయ వ్యవస్థలో కొత్త ఆలోచనలు, ఆచరణలు ప్రాధాన్యం పొందుతాయి. అయితే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమవుతున్న నాయకులు రాజకీయవేత్తలలో ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయడం ద్వారా ప్రజాస్వామ్యన్ని మరింత దుర్బల పరుస్తున్నారు. ఒక నాయకుడి రాజకీయ జీవితం ముగిసిపోయిందని ఏ దశలోనైనా నిశ్చితంగా చెప్పడం ఎంతమాత్రం సమంజసం కాదు. అయితే ఇమ్రాన్ ఖాన్, నవ్‌జోత్ సింగ్ సిద్ధూలు తమ తప్పటడుగుల మూలంగానే రాజకీయ పతనానికి లోనయ్యారు. తద్వారా భవిష్యత్తులో మరే క్రీడాయోధుడూ రాజకీయరంగంలో ప్రవేశించడాన్ని మరింత క్లిష్టతరం చేశారు. అటు పాకిస్థాన్ లోనూ ఇటు భారత్ లోనూ కొత్త రాజకీయ నాయకులు, కొత్త భావాలు అవసరమైన తరుణంలో ఇటువంటి పరిస్థితులు ఏర్పడడం చాలా శోచనీయం.

## సెమటపద్యం

నెత్తిమీద మాయారక మునుపే
గాసముండి
గొడ్డుసాకిరీజేసి బత్కంత మట్టిపాలైన
మానాన్న
ఇప్పటికీ భూతల్లి రుణమెట్లాదీర్చాల్నో
ఆలోచిస్తడు.
ఒండుమట్టికోసం కోడికూతకు ముందే
ఎద్దులకొట్టంలో ఎన్నెలై పొడుస్తాడు మా
నాయిన.
కొట్టంలోనే మాసారి తెగిన పగ్గంపేనుకొని
గుంజకు తగిలించిన సెలకాలను భుజంపై
ఏసుకోని
బండెద్దులుగట్టుకొని ఆకలిరాగమొకటి
ఎత్తుకుంటాడు.
కరిగేటులో ఎద్దుకాలిరిగిన
తుమ్మముల్లునుజి
కొనగోటికందకుంటే మునిపంటితోదీసి
ఎద్దులు నాబిడ్డలేనని యదపై
చేయ్యేసుకొని మురిసిపోయే
పొద్దుపొడుపు నవ్వు మా నాయిన.
చెరువు మట్టిని గంపలతో ఎత్తి
మట్టిపెడ్డలను బువ్వముద్దలుగా
సూసుకుంటాడు
బండి బండికో ముసలితాత కూతేస్తుంటే
ఎక్కడ లేని ఊపుతో ఊరౌతలి కుక్క
బండి మండిగపు నీడపాటులో సేదతీర్తది.
పెద్దగట్టు యాపమానుగుట్ట
కొచ్చగట్టు దుప్పరాయిగుట్ట
తుమ్మసానికుంట
ఏ గుట్టనడిగిన ఏ కుంటనడిగిన
పసులుగాసి నెత్తిమీద సద్దిబెట్టుకొని
నడిసిన
బత్కును ఏ రాయినడిగిన
రాతిగుట్టలన్నీ చరిత్ర చిహ్నాలైతాయి.
కట్టుకపోయిన సద్ది
తుమ్మకొమ్మకు తగిలిస్తే
పడమటి గాలికి ఊగూగి
కూరబువ్వ సింతొక్కంత కలిసిపోయినా
కడుపుల ఆకలి కరాళనృత్యం చేసినా
కంటనీరు ఎరుగకుండా
కమ్మటినీళ్ళు తాగి కష్టజీవిగా
మారిపోతాడు.
ఆకలాపుకోలేక సద్దిముడిని ఇప్పుకోని
ఎంగిలిచేసి సగం తినేసిన
తినేటప్పుడు కుక్కకొక రొట్టెముర్క ఇసిరేసి
జీవితాన్ని ఎలా బత్కాలో
ఈ ప్రపంచానికి గుణపాఠమై
పంటసేన్లో అసలైన
సెమట పద్యమై నిలిచిపోతాడు మా
నాయిన.

అవనిశ్రీ

# పేదలకు పెద్ద చదువులే లక్ష్యంగా 'జగనన్న వసతి దీవెన'

## సెంట్రల్ నియోజకవర్గంలో 5,902 మంది విద్యార్థులకు రూ.5.66 కోట్ల లబ్ధి: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి :పేదలకు చదువు భారం కాకూడదని మహోన్నత ఆశయంతో సీఎం జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి 2021-22 విద్యా సంవత్సరానికి గానూ రెండో విడత వసతి దీవెన ద్వారా 5,902 మంది విద్యార్థులకు రూ. 5 కోట్ల 66 లక్షల 40 వేలు 5,292 మంది తల్లుల ఖాతాలలో నేడు జమ చేయడం జరిగిందని ఓ ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రమంతటా జరిపిన సుదీర్ఘ పాదయాత్రలో విద్యార్థుల కష్టాలను స్వయంగా చూసిన జగనన్న.. వారందరికీ భరోసా కల్పించేలా 'జగనన్న వసతి దీవెన' పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏటా రెండు వాయిదాల్లో ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు చొప్పున, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేల చొప్పున, డిగ్రీ, ఆపై కోర్సులు అభ్యసించే వారికి రూ.20 వేల చొప్పున వసతి, భోజన ఖర్చులను చెల్లించేందుకు 'జగనన్న వసతి దీవెన' కార్యక్రమానికి సీఎం రూపకల్పన చేశారన్నారు. పేదరికంలో ఉన్న ఏ ఒక్క విద్యార్థి కూడా ఉన్నత చదువులకు దూరం కాకూడదన్న సంకల్పంతో పథకాన్ని అమల్లోకి తెచ్చి.. వారి జీవితాలలో చదువుల దీపాలు వెలిగించారన్నారు. ఈ పథకం ద్వారా విద్యారంగంలో డ్రాప్ అవుట్‌లు తగ్గాయని మల్లాది విష్ణు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం అందిస్తున్న ఫీ జురీయింబర్స్‌మెంట్, వసతి దీవెన, అమ్మఒడి, నాడు-నేడు లాంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కనుకనే ప్రజలు వైఎస్ జగన్ ని తండ్రికి మించిన తనయుడిగా భావిస్తున్నారని మల్లాది విష్ణు అన్నారు. భావితరాల తలరాతలు మార్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు.

## రాజమహేంద్రవరం మునిసిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్ భాధ్యతలు స్వీకరణ



రాజమహేంద్రవరం సిటీ: ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యాలను ప్రజలకు చేరవేయడం లో తన వంతు కృషి చేస్తానని నగరపాలక సంస్థ కమిషనర్ టి. దినేష్ కుమార్ హామీ ఇచ్చారు. శుక్రవారం స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా దినేష్ కుమార్ మాట్లాడుతూ, నగర ప్రజల సహకారంతో రాజమహేంద్రవరాన్ని మరింత సుందరంగా తీర్చిద్దేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. నూతన జిల్లా లు ఏర్పాటు చెయ్యడం ద్వారా పరిపాలన వ్యవస్థ మరింత గా ప్రజలకు చేరువ చెయ్యడం జరిగిందన్నారు. ప్రజలకు చేరువగా డోర్ స్టెప్స్ వద్ద ప్రభుత్వ పథకాలు అందించాలనే ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పనిచేసే, సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాజమహేంద్రవరం నగరాన్ని సుందర నగరంగా, గ్రీన్ సిటీ గా తీర్చిదిద్దదానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగులో మరింత మెరుగైన ర్యాంక్ వొచ్చేలా పనిచెయ్యడం జరుగుతుందన్నారు. అందరితో కలిసి నగర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లో ప్రజల భాగస్వామ్యం తో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థఅధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కమిషనర్ కి అభినందనలు తెలియజేశారు.

## జిల్లాలోని జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలను వేగవంతం చెయ్యాలి: కలెక్టర్ డా.కె. మాధవీలత



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని , అందుకనుగుణంగా వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.కె. మాధవీలత స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో హౌసింగ్, అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ, జిల్లా పరిధిలో లబ్దిదారులు ఇంటి నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని స్పష్టం చేసినందున వివిధ దశల్లో ఉన్న వాటిలో తదుపరి పురోగతి సాధించాలన్నారు. ప్రతి రోజు క్షేత్రస్థాయిలోని సిబ్బంది, అధికారులతో పురోగతి పై సమీక్ష నిర్వహించాలన్నారు. సిబ్బందికి లక్ష్యాలను నిర్దేశించి ప్రగతి చూపాల్సి ఉందన్నారు. ప్రభుత్వ ఇళ్ళ నిర్మాణాలు చేసేందుకు ఆసక్తి చూపే కాంట్రాక్టర్లకి అడ్వాన్స్ ఇచ్చి, తదుపరి ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేసిన తర్వాత సర్దుబాటు చేసే విషయం పై సమగ్ర కార్యాచరణ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రతి గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమీక్ష చేస్తున్నందున, ఈ విషయంలో అలసత్వం వహించారదన్నారు. ఈ సమావేశానికి ఆర్డీవో ఎస్. మల్లిబాబు, హౌసింగ్ డిహెచ్ ఓ డి.తారక్ చంద్, హౌసింగ్ ఈ ఈ లు జి.సోములు, సిహెచ్. బాబూరావు,డీఈలు ఆర్ వేణు గోపాల్, జి.పరశురామ్, కె.ఎస్.ఎన్. రెడ్డి, జి.శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

## ఉత్తమ వాలంటీర్లకు సేవ రత్న సేవా మిత్ర పురస్కారాలు అందజేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహ నరావు



నందిగామ ఏప్రిల్ 8 ప్రజాపాలన ప్రతినిధి: నగర పం చాయతీ కార్యాలయంలో ఉత్తమ సేవలందించిన వా ర్డు వాలంటీర్లకు సేవామిత్ర - సేవారత్న- సేవవజ్ర పు రస్కారాలను శాసనసభ్యుడు మొండితోక జగన్ మో హన్ రావు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా భావంతో పనిచేస్తున్న వాలంటీర్ల ద్వారా దేశమంతా ఆంధ్ర ప్రదేశ్ వైపు చూ సేలా గొప్ప వ్యవస్థను ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని , వాలంటీర్లు అంటే స్వచ్ఛంద సేవకులని ,వారు చేస్తున్నది ఉద్యో గం కంటే గొప్ప సేవ అని , అలాంటి గొప్ప వ్యవస్థ ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటయిందని , గ్రామ వార్డు స చివాలయాల్లో 1.30 లక్షల మంది పని చేస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వైయస్ జగన్ ప్రభుత్వం అందజే స్తుందని తెలిపారు , ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ కాలెండర్ ప్రకారం ఎవరికి ,ఎప్పుడు ఎంత లబ్ధి చేకూ రుతుందో ప్రతి ఇంటికి వెళ్లి తలుపు తట్టి తెలియజే స్తు , లబ్ధిదారులతో దగ్గరుండి దరఖాస్తు చేయించి , వారికి 33 ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందే లా విప్లవాత్మక మార్పు తో సేవలందిస్తున్న వాలంటీ ర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న గర పంచాయతీ కమిషనర్ డాక్టర్ జయరామ్ , వైస్ చైర్మన్ మాడుగుల నాగరత్నం , కౌన్సిల్ మరియు కో ఆప్షన్ సభ్యులు , మున్సిపల్ సిబ్బంది , సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పా ర్టీ నాయకులు పాల్గొన్నారు.

## 40 ఏళ్ల ఆటోనగర్ వాసులు కల నెరవేర్చిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి ఘన సత్కారం



నరసరావుపేట.ఏప్రిల్ 8(ప్రజాపాలన ప్రతి నిధి) :నరస రావుపేట పట్టణంలోని చిలక లూరిపేట రోడ్డులో ఆటో నగర్ ఏర్పాటు కు నిన్న గౌరవ సీఎం అనుమతులు మంజూరు చేసిన నేపథ్యంలో ఇవాళ నరసరావుపేట పట్టణంలోని 60 అడుగుల రోడ్డు నందు గల పార్టీ కార్యాలయంలో ఆటో నగర్ అసోసియేషన్ అధ్వర్యంలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఆటో నగర్ కోసం ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్నారు. 2014లో ఆటో నగర్ కోసం మనం అందరం కూర్చొని మాట్లాడుకోవడం జరిగిందన్నారు. అప్పుడు అధికారంలోకి రాలేకపోయాం. అనంతరం జరిగిన పరిస్థితులు మీ అందరికీ తెలుసు. 2019లో మళ్లీ తన్ను గెలిపించి జగన్ గారిని సీఎం గా చేశారని అన్నారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు నేను అవకాశం వచ్చిన ప్రతిసారీ సీఎం ని అడిగాను అని అన్నారు. ఆయన కూడా కెన్ బి డన్ అని అన్నారని తెలిపారు. నిన్న భారీగా విచ్చేసిన ప్రజానీకాన్ని చూసి అడిగిన అన్ని కాదనకుండా మంజూరు చేశారని అన్నారు. సిఎం గారు మాట ఇస్తే తప్పరని.. అన్నారు. అందరం కలిసి ఈ ఆటో నగర్ ను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. కమిటిగా ఏర్పడి ముందుకు సాగుదాం అన్నారు.

## ప్రతి సోమవారం స్పందన ఫిర్యాదులు స్వీకారం



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: స్పందన ఫిర్యాదులను నూతనంగా బొమ్మూరు గ్రామంలో న్యాక్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కలెక్టర్ కార్యాలయం లో ఇకపై ప్రతి సోమవారం స్పందన ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.కె. మాధవీలత పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం లో సంబంధించిన శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా.కె. మాధవీలత మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ వారికి అందచేసే స్పందన ఫిర్యాదులను ఏప్రిల్ 11వ నుంచి జిల్లా కలెక్టరేట్ లో స్వీకరించడం జరుగుతుందన్నారు. రాజమహేంద్రవరం రూరల్ గ్రామం ధవళేశ్వరం లో ఉన్న న్యాక్ (ఎన్. ఏ. సి) భవనంలో కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. స్పందన కి ప్రజలు రావడానికి వీలుగా ఆర్టీసీ బస్ స్టాండ్ నుంచి ఉదయం 9 నుంచి మ. 2 వరకు తాత్కాలికంగా ఉచిత బస్సు సర్వీసు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా స్థానిక సబ్ కలెక్టర్ నుంచి స్పందన లో ఫిర్యాదులు ఇచ్చే ప్రజల కోసం కూడా ఉచిత బస్సు ను ఏప్రిల్ 11 వ తేదీన నడుపుతున్నట్లు మాధవీలత తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్పందన ఫిర్యాదులను గ్రామ/వార్డు సచివాలయాల్లో , రెవెన్యూ, మండల స్థాయిల్లో కూడా స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మోరంపూడి నుంచి వేమగిరి వైపు వెళ్లే జాతీయ రహదారి మార్గంలో ఉన్న హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న న్యాక్ భవన సముదాయంలో కలెక్టరేట్ ఏర్పాటు చెయ్యడం జరిగిందని కలెక్టర్ డా.మాధవీలత తెలిపారు. రాజమహేంద్రవరం కి పలు రూట్లలో నడిపే ఆర్టీసీ బస్సులు సోమవారం రోజున ఉదయం కొన్ని బస్సులు కలెక్టరేట్ మీదుగా నడిపేలా రూట్ మ్యాప్ రూపొందించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో ఎస్.మల్లిబాబు, ఆర్టీసీ, రవాణా, రెవెన్యూ శాఖ లకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై చైర్ పర్సన్ సమీక్ష



నరసాపురం, ఏప్రిల్ 8 (ప్రజాపాలన ప్రతినిధి) : శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ జయరాజు పట్టణంలోని 28 వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ప్రతీ ఇంటి నుండి పారిశుధ్య సిబ్బంది సేకరించే చెత్తను పొడిచెత్త, తడిచెత్త మరియు ప్రమాదకర చెత్తను వేరువేరుగా సేకరించాలని పారిశుధ్య సిబ్బందికి సూచించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలు చెత్తను 3 రకాలుగా వేరుచేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని తెలిపారు. ఆవిధముగా చెత్తను వేరుచేయని యెడల పారిశుధ్య సిబ్బంది ఆయా గృహముల నుండి చెత్తను సేకరించబోరని ఆమె తెలిపారు. క్లీన్ నరసాపురం పట్టణంగా తీర్చిదిద్దేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని పట్టణ ప్రజలు తమ నివాసాల ఎదురుగా గాని, రోడ్లపైగాని, తమ నివాసాల సమీపంలో ఉన్న ఖాళీ స్థలములలో గాని, డ్రైన్లలో గాని చెత్తను వేసిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలు మునిసిపల్ పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో 28 వార్డు కౌన్సిలర్ కొడమంచి పెంటయ్య, సిర్రా కాంతమ్మ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బోర్డ్ ఆఫ్ స్టడీస్ తో బి ఇ డీ కళాశాలలకు ఇబ్బంది లేదు


గోకవరం ప్రజా పాలన విలేకరి ఏప్రిల్ 8 : నన్నయ విశ్వవిద్యాలయంకు అనుబంధ అయినప్పటి నుండి ఇప్పటి వరకు బి ఇ డీ కళాశాలలు రికార్డులు మూల్యాంకనం పారదర్శకంగా జరుగుతుందని, ఏ కళాశాల బోర్డ్ ఆఫ్ స్టడీస్ వలన ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని తూర్పు పశ్చిమ గోదావరి ప్రైవేట్ బి.ఇ.డీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సెక్రెటరీ బొడ్డు సువర్ణ కుమార్ అన్నారు. శుక్రవారం గోకవరం మండలం కృష్ణుని పాలెం పంచాయతీ పరిధిలోని హాన్నా కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హాన్నా విద్యాసంస్థల అధినేత, తూర్పు పశ్చిమ గోదావరి ప్రైవేట్ బి.ఇ.డీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సెక్రెటరీ బొడ్డు సువర్ణ కుమార్ మాట్లాడుతూ బి ఇ డీ కళాశాలలు ప్రాథమికంగా విద్యా కళాశాలల నియంత్రణ మండలి అయినా యన్, సి ,టి,ఇ ద్వారా గుర్తింపు పొంది యూనివర్సిటీ అనుమతులతో నిర్వహించడం జరుగుతుందన్నారు. బి ఇ డీ కళాశాలలు యన్ సి టి ఇ నిర్దేశించిన ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఏ పీ యస్ సి హెచ్ ఇ తో రూపొందించబడిన విద్యా ప్రణాళిక అనుసరించి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బీఈడీ కళాశాలలో తరగతులు నిర్వహిస్తాయన్నారు. బోధన సంబంధిత కార్యక్రమాల నిర్వహణకు ప్రతి విశ్వవిద్యాలయం ఒక బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఏర్పాటుచేసి దానిద్వారా బోధన మూల్యాంకన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. బోర్డ్ ఆఫ్ స్టడీస్ అధికారులకు, రికార్డుల మూల్యాంకన సభ్యులకు బి ఇ డీ కళాశాలల యాజమాన్యం ఎటువంటి డబ్బులు చెల్లించలేదు అన్నారు . విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని బి ఇ డీ కళాశాలల యాజమాన్యం సిబ్బంది పూర్తి పారదర్శకతతో పని చేస్తూ ముందుకు వెళుతూ ఉంటే కొన్ని పత్రికల్లో మాత్రం అవాస్తవాలను ప్రచురిస్తున్నారు అని ఆరోపించారు. ఇటువంటి నిరాధారమైన వార్తలతో బి ఇ డీ కళాశాలలో చేరే విద్యార్థులు ఆందోళనకు గురై మానసికంగా ఇబ్బందికి గురి అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. అలాగే బి ఇ డీ కళాశాల యాజమాన్యం సిబ్బంది యొక్క భవిష్యత్తు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందన్నారు.

## కరోనా సమయంలో సైతం వాలంటీర్స్ సేవలందించారు: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఏప్రిల్8 ప్రజా పాలన ప్రతినిధి:రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ సేవ కనపర్చిన వాలంటీర్స్ కి రా ష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న ప్రోత్సాహకంలో భాగంగా శుక్రవారం జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని చి ల్లకల్లు గ్రామంలోని,పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాలంటీర్స్ పురస్కారాల ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాలంటీర్స్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచింది అని, ఎటువంటి రాజకీయాలకు తావులేకుండా స్వచ్ఛందంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందివ్వలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్స్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది, వార్డులో గ్రామాల్లో యా బై ఇళ్ళు వారికి అప్పజెప్పి ఆ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలను నేరుగా అందించడంలో వాలంటీర్స్ ప్ర ముఖ పాత్ర పోషించారు అని, అవినీతికి తావులేకుం డా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడం,ఇం టిం టికి సర్వే,ఫేంచన్లు పంపిణీ, సచివాలయ సేవలు ఇలా అన్ని రకాలుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వార ధులు గా వాలంటీర్స్ పనిచేసారు అని, కరోనా కష్ట సమయంలో సైతం వాలంటీర్స్ తెగువ చూపించి త మ సేవలను అందివ్వడం జరిగింది అని, ఇంతటి గొ ప్ప సేవలు అందించిన మీకు వరుసగా రెండోసారి పు రస్కారాలను అందిస్తూ ప్రోత్సాహం అందివ్వడం ము ఖ్యమంత్రి గారి గొప్ప మనస్సు కు నిదర్శనం అని, మీ రు కూడా రాబోయే రోజుల్లో మరింతగా ప్రజలకు సేవ చేసి జగన్ గారు మీ మీద పెట్టుకున్న నమ్మకానికి పూ ర్తి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె డిసిసి బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సి పల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జిల్లా ప్రచర కమి టీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు చిలుకురి శ్రీనివాసరావు, ముత్తినేని విజయశేకర్,మాజీ సర్పంచ్ సంపతి విజిత, మండవ శ్రీనివాస్ గౌడ్,వేల్పుల విజయ్,దొంగల జయచంద్ర గాంధీ ,సచివాలయ సిబ్బంది, వలేంటిర్స్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు పోషకాహారం పంపిణీ




నరసరావుపేట ,ఏప్రిల్ 8 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ఆధ్వర్యంలో లో చిన్నారులకు పోషక ఆహారాన్ని పంపిణీ చేశారు. హెచ్ ఐ వి తో జీవిస్తున్న చిన్నారులకు పోషకాహారాన్ని శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కి పుష్పాల శ్రీకృష్ణ( చైతన్య) వారి సతీమణి శ్రీమతి జోయింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న ఇటువంటి చిన్నారుల కు సహకారం అందించడం చాలా సంతోషకరం అని అన్నారు. వీరికి సహాయం అందిస్తున్న రామాంజనేయుల ను అభినందించారు. హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ చేస్తున్న చేస్తున్న సేవలు లను కొనియాడారు. ఈ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ సంస్థ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్ మాట్లాడుతూ హెచ్ఐవి తో జీవిస్తున్న చిన్నారులకు పోషకాహారం తీసుకోవడం వల్ల వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి వారు మరింత సంతోషంగా ఆరోగ్యంగా ఉండటానికి ఉపయోగపడుతుందని అన్నారు. సమస్త పనిచేస్తున్న మండలాల్లో 250 మంది చిన్నారులు ఉన్నారని. వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమస్త సిబ్బంది ఉదయరాజు, జయ బాబు ,వాసవి ,శివరాజ్ నాగలక్ష్మి, వెంకట్, చంద్ర, వై ఆర్ జి కేర్ సిబ్బంది జయ కుమారి, మేరీ తదితరులు పాల్గొన్నారు

## అగ్గిపెట్టెలు లాంతర్లతో వినూత్న ప్రదర్శన



నందిగామ ఏప్రిల్ ప్రజాపాలన ప్రతినిధి:ప్రస్తుత పరి స్థితుల్లో రాష్ట్రమంతా కరెంటు కోతలతో ప్రజలు అనే కమైన ఇబ్బందులు పడుతున్న దృశ్యం స్థానిక తెలు గుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తం గిరాల సౌమ్య మాజీమంత్రి దేవినేని ఉమామ హే శ్వ రరావు లాంతర్లు విసనకర్రలు కొవ్వొత్తులతో వినూత్న ప్రదర్శన చేశారు ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూఏపీలో అగ్గిపెట్టెలు, కొవ్వొత్తులు, లాంతర్ల పరిశ్ర మలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. సెల్ ఫోన్ లైట్ల వెలుతురులో ప్రసవా లు జరుగుతున్నాయంటే అంటే ఏపీ ప్రభుత్వం ఏ పరిస్థితుల్లో ఉందో అర్థమవుతుందన్నారు. ఆస్పత్రుల్లో కరెంటు లేక విసనకర్రతో రోగులు అవస్థలు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భవిత సెంటర్ లో ఆకస్మిక తనిఖీ



గోకవరం ప్రజా పాలన విలేకరి ఏప్రిల్ 8 :గోకవరం లో భవిత సెంటర్ ను జిల్లా సహిత విద్య సమన్వయకర్త స్నేహలత శుక్రవారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పిల్లల సామర్థ్యాలను ఉపాధ్యాయులనుఅడిగి తెలుసుకున్నారు..15 మంది పిల్లలు హాజరైనట్లుఉపాధ్యాయుని తెలిపారు. ఈ సందర్భంగా స్నేహలత పిల్లల యొక్క నైపుణ్యాలను పరిశీలించారు. దివ్యాంగ పిల్లలను ప్రతి ఒక్కరిని వారి సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు పిల్లలు చేసే ఇంటి పనిని చూసి పిల్లలను ప్రశంసించారు. భవితసెంటర్ నందు పిల్లలు రోజురోజుకు మానసిక అభివృద్ధి చెందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐ ఇ ఆర్ పి లు ఎస్తేరు రాణి, మణి, జగ్గంపేట భవిత సెంటర్ ఉపాధ్యాయుడు పెద్దకాపు, మహిళా పోలీస్ తదితరులు పాల్గొన్నారు. దివ్యాంగ పిల్లలు బయటకు వెళ్ళేటప్పుడు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయంపై వారికి స్నేహలత అవగాహన కల్పించారు....

## తనకు న్యాయం చేయాలంటున్న విద్యార్థి



వినుకొండ ఏప్రిల్ 08(ప్రజాపాలన ప్రతినిధి):ఆంధ్ర లొయోల కాలేజీ యాజమాన్యం నాకు అన్యాయం చేసారంటు కంచర్ల వెంకట నాగంజనేయులు మాట్లాడుతూ నా పేరు కంచర్ల వెంకట నాగాంజనేయులు మాది వినుకొండ మండలం పెద్దకంచర్ల గ్రామం నేను ఇంటర్మీడియెట్ పూర్తి చేసుకొని విజయవాడ లోని ఆంధ్ర లొయోల కాలేజీ లో చదువుకుందాం అని వెళ్లి అక్కడ బి.కం కంప్యూటర్స్ కోర్స్ కోసం అప్లికేషన్ పెట్టాను.కానీ కాలేజీ యాజమాన్యం నేను పెట్టిన అప్లికేషన్ ని రద్దు చేసి బి.ఒకేషనల్ పారామెడికల్ అండ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అనే కోర్స్ కి అప్లికేషన్ పెట్టించి మీకు ఈ కోర్స్ చేయటం వాళ్ళ మంచి జీవితం ఉంటుంది అని బలవంతంగా జాయిన్ చేపించారు . మాకు తరువాత మా సీనియర్స్ ద్వారా ఆయా కోర్స్ కి రిజిస్ట్రేషన్ లేదు అనే విషయం తెలిసింది.మేము అందరం కలిసి అడగటం వలన హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ జి.ఎం.శ్రీరంగం సర్ మీరు ఎవ్వరు చెప్పిన మాటలు నమ్మకండి మీ 3ర్డ్ ఇయర్ ఐపోయే లోపల మీకు రిజిస్ట్రేషన్ వస్తుంది అని చెప్పారు. మేము గెట్టిగా అడిగినప్పుడు మీకు సర్టిఫికెట్స్ ఎలా వస్తాయో చూస్తాం అని బెదిరింపులు చేసారు .నిజం చెప్పాలి అంతే అలాంటి ఒక గ్రూప్ ఉంది అని అక్కడ ఉండే పక్క డిపార్ట్మెంట్ వాళ్ళకి కూడా తెలియదు . తరువాత మా తల్లిదండ్రులు మాట్లాడదాం అని వచ్చినప్పుడు వాళ్ళని గంటలు గంటలు వెయిట్ చేపించి తరువాత లోపాలకి పిలిచి కనీసం మాట్లాడకుండా వెళ్లిపొమ్మని అంటున్నారు .అక్కడ ఉండే ప్రిన్సిపాల్ వెళ్లి మీ ఫాకల్టీ ని హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ ని అడగండి అంటున్నారు మా ఫాకల్టీ ని అడిగితేయ్ మాకు తెలియదు వెళ్లి ఆఫీస్ లో అడగండి అని అంటున్నారు .హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ ని అడిగితే మీ సీనియర్స్ గవర్నమెంట్ జాబ్స్ చేస్తున్నారు మీకు ఏది యూనివర్సిటీ సర్టిఫికెట్ దీని విలువ మీకు తెలియదు అని మాట్లాడుతున్నారు కానీ మేము ఆ విలువైన సర్టిఫికెట్స్ ని తీసుకొని ప్రైవేట్ హాస్పిటల్స్ కి వెళ్తే జాబ్ కోసం అసలు ఇది ఉపయోగం ఉండదు ఈ సర్టిఫికెట్ కి పనికి రాదు అని చెప్తున్నారు మా సినీర్స్ ని అడిగితేయ్ ఎవ్వరు చెప్పారు మీకు అసలు అది ఉపయోగం ఉండదు దేనికి పనికి రాదు అని అంటున్నారు. యూనివర్సిటీ వాళ్ళని అడిగితేయ్ మీ కాలేజీ అటానమస్ మాకు సమందం ఉండదు అని అంటున్నారు .కాలేజీ యాజమాన్యం అసలు పట్టించుకోవట్లేదు మేము మూడు సంవత్సరాలు చదివి దేనికి ఉపయోగం లేకుండాపొంది. నాకూ న్యాయం జరిగేలా చేస్తారు అని నమ్మకంతో నేను మీడియా ముందుకు వచ్చాను అన్నారు.

## పెన్షన్లు సమయానికి ఇవ్వండి మహాప్రభో..



గోకవరం ప్రజా పాలన విలేకరి ఏప్రిల్ 8 :సమయానికి పెన్షన్లు అందక పెన్షన్ దారులు నానా ఇబ్బందుల పాలవుతున్న సంఘటనలు గోకవరం మండలంలో చోటు చేసుకున్నాయి.ఇదే విషయంపై తంటికొండ తెలుగుదేశం పార్టీ నాయకులు స్పందించి,పెన్షన్ దారుల అందరికి సమయానికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని స్థానిక పంచాయతీ సెక్రెటరీ గనిరాజు కి వినతి పత్రం అందజేశారు.ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి గనిరాజు ను వివరణ అడుగగా, తంటికొండ గ్రామంలో 737 మంది పెన్షన్దారులు ఉన్నారని, వారిలో 682మందికి మాత్రమే పెన్షన్ సొమ్ము జమ అయిందని, ఇంకా 55 మందికి సొమ్ము రావాల్సి ఉన్నదని, డబ్బులు వచ్చిన తర్వాత మిగతా 55 మందికి అందిస్తామని తెలియజేశారు.ఏప్రిల్ 8వ. తారీకు మధ్యాహ్నం వరకు కూడా పెన్షన్ సొమ్ము జమ అవ్వక పోవడంతో, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ మరో శ్రీలంక కాబోతుందా...అనే అనుమానం వ్యక్తమవుతోందని, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు సమయానికి డబ్బులు అందకపోతే మందుల కొనుక్కునే వారికి, వాటిపై ఆధారపడి జీవించే వారు అనేక ఇబ్బందులకు గురవుతారని తెలియజేశారు. అవ్వ, తాతలను ఇబ్బందులకు గురి చేస్తే, వారి పక్షాన తెలుగుదేశం పార్టీ పోరాడుతుందని, తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తంటికొండ మాజీ చైర్మన్ బదిరెడ్డి. బాబి, తంటికొండ గ్రామకన్వీనర్ నాగం.వెంకటపతి, గెడ్డం బాబు, బదిరెడ్డి వీరభద్రం, పల్లాల. నరేష్, లావేటి. అప్పారావు, 1వ వార్డు మెంబర్ వెలుగుల. శీను, ఎల్లపు దుర్గ తదితర నాయకులు, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## పాఠశాల ను సందర్శించిన బాపట్ల జిల్లా విద్యాధికారి...



బాపట్ల(ప్రజాపాలన ప్రతినిధి) :బాపట్ల సరస్వతీ స్మారక ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి జె వి రామారావు.ప్రతీ తరగతి గదిని క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రాముఖ్యత ను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు పోషకాహారం ను తీసుకోవాలని,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న గోరుముద్ద పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు.మధ్యాహ్న భోజనం వినియోగించుకోవాలని కోరుతూ వాటి తీరు తెన్నులను పరిశీలించారు.పదవ తరగతి ప్రీ పబ్లిక్ పరీక్షలు నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యను పేద వర్గాలకు అందించిన ఘనత ఈ ప్రభుత్వానిది: జిల్లా కలెక్టర్ డా. మాధవీలత



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: జగనన్న వసతి దీవెన పథకం ద్వారా తూర్పుగోదావరి జిల్లాలో ఏడు నియోజకవర్గ పరిధిలోని 34,261 మంది విద్యార్థులకు చెందిన 30559 మంది తల్లుల ఖాతాలో రూ.32.61 కోట్లు జమ చేసామని జిల్లా కలెక్టర్ డా.మాధవీలత పేర్కొన్నారు. నంద్యాల నుంచి ముఖ్యమంత్రి పాల్గొన్న సమావేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం ఉదయం స్థానిక ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో జగనన్న వసతి దీవెన కార్యక్రమంలో శాసన సభ్యులు జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ గా భాధ్యతలు చేపట్టిన తర్వాత జగనన్న విద్యా దీవెన వంటి కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి పాల్గొనడం ఒక మరుపురాని సంఘటన గా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎంతో ఆలోచించి జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన ప్రవేశ పెట్టి అమలు చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి తాను చదువుకో గలను అనే స్థైర్యాన్ని ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కల్పించగలిగారు. మన భవిష్యత్తు కి పునాది విద్య , అటువంటి విద్యను పేద, నిరుపేద, మధ్యతరగతి వర్గాలకు అందించిన ఘనత ఈ ప్రభుత్వానిదని జిల్లా కలెక్టర్ డా. మాధవీలత తెలిపారు.శాసన సభ్యులు తలారి వెంకట్రావు మాట్లాడుతూ, విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకుంటూ ఫీజ్ రీయింబర్సు కింద అన్ని వర్గాలకు సమన్యాయం చేసారని తెలిపారు. ఆర్ట్స్ కళాశాల పరిధిలో ని 3,666 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలో రూ.3.48 కోట్లు జమ చెయ్యడం జరిగిందన్నారు.

సంక్షేమ పథకాలు అమలు చెయ్యడం లో బ్రాండ్ అంబాసిడర్ మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని శాసన సభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. తండ్రి ఒక అడుగు వేస్తే తాను రెండడుగులు వేస్తానని చెప్పి ఆచరణలో చూపిన వ్యక్తి జగనన్న అన్నారు.

**విద్యార్థుల మనోభావాలు :** ఏ. స్వాతి మాట్లాడుతూ, మా ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో ప్రభుత్వ కళాశాలలో చదువుతున్ననని, జగనన్న విద్యా దీవెన సొమ్ము తో కంప్యూటర్ కొనుగోలు చేసాను, ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను, నా వంటి ఎందరో విద్యార్థులకు ఆర్థిక భరోసా కల్పించి ఉన్నత చదువులు చదివేందుకు ఆస్కారం ఏర్పడిందని తెలిపారుసి.సాయి మాట్లాడుతూ, జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన పథకం నా వంటి ఎందరో పేద, నిరుపేద వర్గాలకు ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ విశ్వేశ్వర రావు, జిల్లా షెడ్యూల్, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి పి.ఎన్వీ . సత్యనారాయణ, సూపరింటెండెంట్ వి.దొరబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి రోజు 12 గంటల పాటు విద్యుత్ కోత

## ఉక్క పోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి



కంచికచర్ల ఏప్రిల్ 8(ప్రజాపాలన ప్రతినిధి)గత కొద్ది రోజులుగా జిల్లా వ్యాప్తంగా అప్రకటిత విద్యుత్ కోత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతం లో ప్లతి రోజు కేవలం 4 నుండి 5 గంటల పాటు కోత విధించారు. కాని వారం రోజులుగా పగలు రాత్రి తేడా లేకుండా రోజుకు 10 నుండి 12 గంటలకు పైగా వి ద్యుత్ కోత విధిస్తున్నారు. ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ పేరుతో ఎడా పెడా కోత విధించటం వల్ల తీవ్ర ఉక్కిపో తకు ప్రజలు అల్లాడిపోతున్నారు.కరంటు పోయిన పృుడు సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ చేస్తే, క రంటు ఎప్పుడు వచ్చేది, ఎప్పుడు కోత విధించేది త మకే సమాచారం లేదని చెబుతున్నారని వినియోగ దారులు పేర్కొంటున్నారు. గతంలో ఎన్నడూ ఇంత దారుణమైన కరంటు కోతలు చూడలేదని, ఓ పక్క విద్యుత్ చార్జలు పెంచుతూ, మరో పక్క గంటల త రబడి అప్రకటిత విద్యుత్ కోతలు విధించటం పట్ల ప్రభుత్వాన్ని ప్రజలు శాపనార్థాలు పెడుతున్నారు. వి ద్యార్థులకు ఆటంకం కొవ్వొత్తుల వెలుగులో చదువు లుకరెంట్ కోత కష్టాలు విద్యార్థులను వెంటాడుతు న్నాయి. ప్రస్తుతం మరో పది రోజుల్లో పరిక్షల సీజన్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఇంటర్, పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, పరీక్షలకు సిద్ధమౌ తున్నారు. ఈ తరుణంలో ప్రతి రోజూ పగలు రాత్రి తేడా లేకుండా గంటల తరబడి విద్యుత్ కోత విధించటం వల్ల చదువుకు ఆటంకం ఏర్పడిందని విద్యార్థు లు వాపోతున్నారు. చేసేది లేక గ్రామాల్లో కొందరు వి ద్యార్థులు ట్యుషన్ లలో రాత్రి సమయంలో 10 మం ది విద్యార్థులు ఒకచోట చేరి కొవ్వత్తుల వెలుగుల మ ధ్య చదువులు కొనసాగించాల్సిన దుస్థితి నెలకొందని విద్యార్థులు వాపోతున్నారు.

తాగునీటి కష్టాలు.

విద్యుత్ కోత వల్ల గ్రామాల్లో తాగునీటి సమస్య జఠి లంగా మారింది. అసలే వేసవి కాలం కావటంతో ప్రజ లకు మంచినీటి వాడకం పెరిగింది. దీనికనుణంగా గ్రా మాల్లో మంచినీటి సరఫరా సక్రమంగా జరగటం లే దు. కరంటం కోత వల్ల కంచికచర్ల మండలం చెవిటిక ల్లు వద్ద కృష్ణానది ఒడ్డున ఏర్పటు చేసిన మంచినీటి పథకానికి మోటార్లు ఆడక నీరందటంలేదు. తాగునీ టి పథకం వద్ద గల సంప్ లో నీరు నింపిన కొద్ది సేప టికే కరంటు కోత వల్ల ఆయా గ్రామాల్లో గల ఓవర్ హెడ్ ట్యాంకులకు సకాలంలో నీటిని అందించలేక పో తున్నట్లు సంబంధిత శాఖ సిబ్బంది వాపోతున్నారు. ముందు ముందు కరంటు కోత పరిస్థితి ఇలాగే ఉ ంటే పెరిగే ఎండ తీవ్రత కు గాలి ఆడక వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని ప్రజలు వా పోతున్నారు.

## చదువుతోనే అన్ని రంగాలలో రాణింపు



భీమవరం, ఏప్రిల్ 8 (ప్రజాపాలన ప్రతినిధి). : చదువుతోనే అన్ని రంగాలలో రాణించగలమని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. శుక్రవారం భీమవరం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన జగనన్న వసతిదీవెన కార్యక్రమంలో కలెక్టర్ పి.ప్రశాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదరికం కారణంగా ఎట్టి పరిస్థితుల్లో చదువులు ఆగిపోకూడదని ప్రభుత్వం జగనన్న వసతిదీవెన ప్రవేశపెట్టడం జరిగిందని అర్హులైన విద్యార్థులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని చదువుల్లో రాణించాలని ఆమె సూచించారు. జగనన్న వసతిదీవెన పథకం కింద 2021- 2022 సంవత్సరానికి సంబంధించి 37,154 మందికి రూ. 35.99 కోట్ల రూపాయల స్కాలర్ షిప్ చెక్కును విద్యార్థులకు అందజేశారు. అర్హులైన విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలకు ఈమొత్తాన్ని జమ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఐటిఐ చదువుతున్న విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ స్థాయి కోర్సులకు రూ. 20 వేలు చొప్పున ఈమొత్తాన్ని సంవత్సరంలో రెండు విడతలుగా చెల్లించడం జరుగుతుందని జిల్లాలో ఎస్సీ, ఎస్ టి, బిసి, ఈబిసి, ముస్లిం, మైనార్టీ, కాపు, క్రిస్టియన్ మైనారిటీకి చెందిన 37,154 మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని కలెక్టర్ తెలిపారు. ముందుగా నంద్యాలలో ఏర్పాటుచేసిన వసతిదీవెన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్న కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా కలెక్టర్ పి ప్రశాంతి, ఇతర అధికారులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, కె.శోభారాణి, బీసీ సంక్షేమ అధికారి పి.సత్యకుమార్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి. పుష్పరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాటర్ పైప్ లైన్లు ప్రారంభం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 08: గుడివాడ పట్టణం బైపాస్ రోడ్డు లోని రాఘవేంద్ర నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ పైప్ లైన్లను పట్టణ వైయస్సార్ సిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా గొర్ల శ్రీను మాట్లాడుతూ రాజేంద్రనగర్ వాసుల సుదీర్ఘ సమస్యను గుర్తించిన మంత్రి కొడాలి నాని సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకొని నూతన పైపులైన్ ల నిర్మాణానికి ఆదేశాలు జారీ చేసి సమస్యను పరిష్కరించి నట్లు ఆయన తెలిపారు. మంత్రి కొడాలి నాని ఆధ్వర్యంలో గుడివాడ పట్టణ సమస్యల పరిష్కారానికి తాము అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా గొర్ల శ్రీను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్ సీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు బాజీ, వైకాపా యూత్ నాయకులు అట్లూరి శశి, రాఘవేంద్ర నగర్ వాసులు పాల్గొన్నారు.

## బి కే ఆర్ వృద్ధాశ్రమం: అమ్మ చిల్డ్రన్ హోమ్ అనాథల పాలిట ఆపద్బాంధవు ఆర్.కే హెల్పింగ్ హాండ్స్



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 08: బి కే ఆర్ వృద్ధాశ్రమం మరియు అమ్మ చిల్డ్రన్ హోమ్ లలో గల అనాథ బాలలకు, వృద్ధులకు అన్నదాన సేవా కార్యక్రమం నిమిత్తం ఆర్.కే హెల్పింగ్ హాండ్స్ వారు నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ చైర్మన్ శ్రీమతి కానూరి శేషు మాధవి మాట్లాడుతూ అనాథల పాలిట ఆపద్బంధు ఆర్.కే హెల్పింగ్ హాండ్స్ వారనీ, అనాథ బాలలను, వృద్ధులను ఆదరించాలనే మంచి ఉద్దేశ్యంతో ఆశ్రమాలలో అన్నదాన సేవా కార్యక్రమ నిమిత్తం గత 6 నెలల నుంచి ప్రతి నెలా నిత్యావసర సరుకులు అందజేస్తున్న ఆర్.కే హెల్పింగ్ హాండ్స్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిత్యవసర సరుకులను పంపిణీని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్



పల్నాడు జిల్లా .నరసరావుపేట .ఏప్రిల్ 8.(ప్రజాపాలన ప్రతినిధి) : నరసరావుపేట పల్నాడు జిల్లా లోని నరసరావుపేట ప్రకాష్ నగర్ లోని యం. డి .ఎం. నెంబర్ 39 0 29 ద్వారా జరుగుతున్న ప్రజా పంపిణీ నిత్యావసర సరుకులు పంపిణీ ని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ శుక్రవారం తనిఖీ చేశారు. పంపిణీ విధానాన్ని పరిశీలించారు కార్డు దారులను బియ్యం పంచదార పంపిణీ విధానం పై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్డుల ద్వారా ఇంటి వద్దనే వాహనం ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేయవలెనని ఆపరేటర్ కు జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు నిర్దేశించిన సమయంలో షెడ్యూల్ ప్రకారం అందరూ ఆపరేటర్లు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని తెలిపారు .ఎవరైనా నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అధికారులు వారివారి పరిధిలో యం.డి.ఎం పర్యవేక్షించాలని ఆదేశించారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కారుమూరి వెంకట నాగేశ్వరరావు



అవనిగడ్డ, ప్రజాపలన ప్రతినిధి08: మోపిదేవి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని పశ్చిమగోదావరి జిల్లా తణుకు ఎమ్మెల్యే కారుమూరి వెంకట నాగేశ్వరరావు దర్శించుకున్నారు.నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి వారిని దర్శించుకొనగా ఆలయ పండితులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అధికారులు నాగేశ్వరరావును ఆలయ మర్యాదలతో సన్మానించారు. మంత్రి పదవి వరించిందనే సమాచారంతోనే కారుమురి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు.

## రామ్మోహన్ నాయుడుకు ఘన స్వాగతం



నరసాపురం, ఏప్రిల్ 8 (ప్రజాపాలన ప్రతినిధి) : కొన్ని నెలల అనంతరం నరసాపురం పట్టణానికి చేరుకున్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ యువనేత, ఎన్నారై కొవ్వలి రామ్మోహన్ నాయుడుకు తెదేపా నాయకులు, మహిళా నేతలు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు పట్టణ శివారుకు చేరుకుని రామ్మోహన్ నాయుడుకు పూల మాలలు, శాలువాలతో చిరు సత్కారం చేసి స్వాగతం పలికారు. భవిష్యత్తులో రామ్మోహన్ నాయుడు ఉన్నత పదవులను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు వారికి తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్వాగత కార్యక్రమంలో పార్టీ నేతలు కడలి నాగిశెట్టి, మల్లాడి మూర్తి, మామిడిశెట్టి ప్రసాద్, తిరుమాని నాగరాజు, మహిళా నేతలు యాళ్ల రాణి, గుడాల సునీత, మామిడిశెట్టి వరలక్ష్మి, కూనపరెడ్డి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రెండు తెలుగు రాష్ట్రాలలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అనుబంధ విభాగాల ఏర్పాటు



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని అన్ని పార్లమెంట్స్ పరిధి లో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి 38 అనుబంధ విభాగాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు పార్స్ కేంద్ర కమిటీ సభ్యురాలు గూడూరి సీతామహాలక్ష్మీ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అనుబంధ విభాగానికి పార్ల మెంట్ కమిటీ/ అసెంబ్లీ కమిటీ/ మండల కమిటీల నిర్మాణము లో పాటించవలసిన పలు సూచనలు చేశారు. కొన్ని సూచనలను సోదాహరణంగా వివరిస్తూ అనుబంధ సంఘాల్లో ఒకటైన అడ్వకేట్స్ విభాగానికి ఈ క్రింది విధంగా కమీటీలను వేయాలని తెలిపారు.

1. పార్లమెంట్ కమిటీలో ప్రెసిడెంట్‌గా ఉన్న నాయకులు 7 కులాలతో లేక అంతకంటే ఎక్కువ కులాలతో పార్లమెంట్ కమిటీని ఏర్పాటు చేయాలి. ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్‌లను నామినేట్ చేయాలి.

2. పార్లమెంట్ కమిటీ వారు 7 కులాలు అంతకుమించిన కులాలతో అసెంబ్లీ కమిటీ ఏర్పాటు చేయాలి. ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్‌లను నామినేట్ చేయాలి.

3. అసెంబ్లీ కమిటీ 7 కులాలతో అంతకుమించిన కులాలతో మండల కమిటీలను ఏర్పాటు చేయాలి. ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్‌లను నామినేట్ చేయాలి.

4. మండల కమిటీలు 3 లేక అంతకంటే ఎక్కువ కులాలతో జడ్పీటిసి, ఎంపీటిసి లను నామినేట్ చేయాలి.

5. అసెంబ్లీ కమిటీ వారు, వారి పరిధిలో మున్సిపాలిటీ కానీ, కార్పొరేషన్ గానీ వుంటే కార్పొరేటర్ కమిటీలు, కౌన్సెలర్ కమిటీలు ఏర్పాటు చేయాలి.

6. అడ్వకేట్ అనుబంధ విభాగాల కమిటీ వారు అడ్వకేట్ విభాగాలను ఏర్పాటుచేసన్తూ మిగిలిన 37 అనుబంధ విభాగాలు మరియు రాజకీయ విభాగానికి పనిచేసే ఆసక్తి ఉన్న నాయకులు మీకు తెలిసిన యెడల వారిని నామినేట్ చేయటానికి స్టేట్ కో-ఆర్డినేటర్ కు గానీ, ఏపీ ఇంచార్జి కి గానీ ప్రతిపాదన లు చేయవచ్చు.

7. అనుబంధ విభాగాలు, రాజకీయ కమిటీ లు పెట్టిన తరువాత గ్రామ కమిటీల ను నియమించబడును పై విధంగా గానే మిగిలిన 37 అనుబంధ సంఘాల కమిటీల నిర్మాణం జరగాలి

ఈ కార్యక్రమంలో పలువురు పార్స్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట వేడుకలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 08: చిన్న ఎరుకపాడు గ్రామంలోని శ్రీ అష్టలక్ష్మి దేవాలయం ప్రాంగణంలో నిర్మించిన అరవై ఎనిమిది అడుగుల శ్రీ వీరాంజనేయ స్వామి వారి విగ్రహం, మూడు అడుగుల మరకత శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట వేడుకలు దత్త పీఠానికి చెందిన స్వామీజీల పర్యవేక్షణ లో అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీ రామనవమి పండుగ ముందు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్టించడం సంతోషకరమని గణపతి సచ్చిదానంద స్వామి హర్షం వ్యక్తం చేశారు. గుడివాడలో ఒక్క అడుగుతో ప్రారంభమైన శ్రీ అష్టలక్ష్మి దేవాలయం భక్తుల సహకారంతో నేడు ప్రాముఖ్యమైనదిగా వెలుగొందుతుండటం అమ్మవారి కరుణా కటాక్షాల ఫలితమేనని దత్తపీఠ స్వామీజీలు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి దేవస్థాన కమిటీ సభ్యులు, వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.

## ఎంపీపీ పులపాక ప్రసన్న లక్ష్మీ గన్నవరం వైస్సార్సీపీ కార్యాలయంలో చిత్రపటానికి నివాళి అర్పించిన నియోజకవర్గ నాయకులు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిది ఏప్రిల్ 08:చిన్న వయసులోనే అందరి మన్ననలు పొంది,మంచి మనిషిగా గుర్తింపు పొందుతూ బాధ్యత గల అధ్యపకురాలుగా విధులు నిర్వహిస్తు,సమాజం పట్ల ఉన్న ప్రేమతో ప్రజలకు తన శక్తి మేర సేవ చేయాలి అని రాజకీయాలలోకి వచ్చి ఎంపీపీగా గెలుపొంది ఉంగుటూరు మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్న ప్రసన్న గారు మరణించడం అందరిని కలిచివేసింది అని,ఆవిడ చేసిన సేవ చిరస్మరణీయంగా మిగులుతాయి అని వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలి అని నియోజకవర్గ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు, మహిళ నాయకులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్**



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్8: ప్రజాప్రతినిధులతో, అధికారులతో సర్వసభ సమావేశం నిర్వహించిన పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ టౌన్ లో మండల పరిషత్ కార్యాలయం నందు మండల అధికారులతో మరియు మండల ప్రజాప్రతినిధులతో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ,ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని,పామర్రు మండలం ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా మన మందరము పని చేయాలని కైలే అనిల్ కుమార్ సూచించారు..ఈ సమావేశంలో మండల ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రథ మహోత్సవం



పొన్నూరు ఏప్రిల్8 (ప్రజా పాలన ప్రతినిధి) :ఈనెల 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి అంబేద్కర్ సెంటర్ వరకు అంబేద్కర్ రథ మహోత్సవం ను నిర్వహిస్తున్నట్లు మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పొందుగుల చైతన్య అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆయన అంబేద్కర్ జయంతి రథ మహోత్సవం గోడ పత్రికను ఆవిష్కరించారు. అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడు అనే నినాదంతో ఈ రథ మహోత్సవం ప్రారంభం అవుతుందని ఈ ఉత్సవంలో పొన్నూరు పరిసర ప్రాంత మాల యువసేన సైనికులతో పాటు మేధావులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల యువసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్స్ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులుగా బిళ్ళ కిషోర్ బాబు నియామకం



ఏప్రిల్ 08 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు గా బిళ్ళ కిషోర్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ కటికల రవికుమార్, పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు గా బిళ్ళ కిషోర్ బాబును నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. బిళ్ళ కిషోర్ బాబు నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షులుగా బండ్లమూడి స్టాలిన్ బాబు నియామకం



ఏప్రిల్ 08 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షులు గా బండ్లమూడి స్టాలిన్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ కటికల రవికుమార్, ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షులు గా బండ్లమూడి స్టాలిన్ బాబును నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. బండ్లమూడి స్టాలిన్ బాబు నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ గుంటూరు ఈస్ట్ నియోజకవర్గ అధ్యక్షులుగా షేక్ కామార్జహా నియామకం



ఏప్రిల్ 08 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) గుంటూరు ఈస్ట్ నియోజకవర్గ అధ్యక్షులు గా షైక్ కామార్జహా నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ కటికల రవికుమార్, గుంటూరు ఈస్ట్ నియోజకవర్గ అధ్యక్షులు గా షేక్ కామార్జహా ను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. షేక్ కామార్జహా నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## విద్యార్థులను పరామర్శించిన ఆర్డీవో



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్08: గుడివాడ మండలం మోటూరు గురుకుల పాఠశాలలో విశ్రాంతి తీసుకుంటున్న విద్యార్థులను పరామర్శించిన ఆర్డీవో వారితో మాట్లాడారు. వసతి గృహంలో అందిస్తున్న సౌకర్యాలు, ఆహార మేను వివరాలను అడిగి ఆర్డిఓ పద్మావతి తెలుసుకున్నారు. ఆర్డిఓ రావడానికి ముందే పాఠశాల అధ్యాపకులు వాస్తవాలు చెప్పవద్దంటూ విద్యార్థులను బెదిరించారని పలువురు తల్లిదండ్రులు ఆర్డిఓ ముందు వాపోయారు. గురుకుల పాఠశాలలో నిబంధనలకు అనుగుణంగా పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించకపోవడం, మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడంతో వసతి గృహ వార్డెన్, పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులను ఆర్డీవో మందలించారు. మరోసారి ఇలా జరిగితే సస్పెన్షన్ తప్పదని ఆర్డీవో పద్మావతి పాఠశాల అధ్యాపకులు, అధికారులను హెచ్చరించారు. ఇంత జరిగినా కనీస చర్యలు తీసుకోకపోవడంతో తిరిగి యధాస్థితి కొనసాగుతుందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్డీవో విచారణలో తాసిల్దార్ శ్రీనివాసరావు, గుడివాడ జడ్పిటిసి గోళ్ల రామకృష్ణ, ఎంపీపీ పుష్ప రాణి, ఎండిఓ వెంకటరమణ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతను తగ్గించాలి

**మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోరుకొండ జాన్ డిమాండ్**



పి గన్నవరం, ప్రజా పాలన ప్రతినిధి :అప్రకటిత విద్యుత్ కోతలను తగ్గించాలని మమతా స్వచ్ఛంద సేవా సంఘం అధ్యక్షులు కోరుకొండ జాన్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి సమయంలో విద్యుత్ కోత పెట్టడం వలన పగలంతా కష్టపడి రాత్రి విశ్రాంతి తీసుకునే సమయంలో కరెంట్ తీసేయడం వలన చంటి పిల్లలు వృద్దులు రాత్రులు నిద్ర పట్టక అవస్థలు పడుతున్నారన్నారు ప్రస్తుతము ప్రతి పనికూడా విద్యుత్ మీద ఆధారపడి ఉండటం వలన కొందరికి జీవనోపాధి విద్యుత్ మీదే ఆధారపడి బ్రతుకుతున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ఆర్థికంగా బాగున్నవారు ఇన్వెర్టర్ సౌకర్యం ఏర్పరుచుకున్నారు, సామాన్య పేద ప్రజలు ఇన్వేటర్ కొనుక్కునే స్థోమత లేక చాలామంది చీకటిలోనే ఉండి కరెంట్ ఎప్పుడు వస్తదా అని ఎదురుచూస్తున్నారని కొన్ని గ్రామాల్లో కరెంటు కోత బాగాఎక్కువగా విధిస్తున్నారుకావున ప్రభుత్వం విద్యుత్ కోతను తగ్గించాలని. ఎస్సీ ఎస్టీలకు కేటాయించిననిధులతో ఎస్సీ ఎస్టీలకు ఇన్వేనేటర్లను. ఉచితంగా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలపై కదంతొక్కిన జనసైనికులు



పి గన్నవరం, ప్రజా పాలన ప్రతినిధి :ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచిన నేపథ్యంలో పి గన్నవరం మండల శాఖ అధ్యక్షులు సాధనాల శ్రీ వేంకట సత్యనారాయణ(జేడీ) ఆధ్వర్యంలో స్థానిక స్థానిక మూడు రోడ్ల కూడలిలో జనసేన నాయకులు విన్నూత రీతిలో. విసిన కర్రలతో దీపపు బుడ్డిలతో ధర్నా నిర్వహించారు తొలుత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జనసేనవీర మహిళలు పూల అలంకరణ చేసి ఈసారి ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ మొండివైఖరి విడనాడాలని పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని అక్రమ విద్యుత్కోతలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా జిల్లా నాయకులు వాసంశెట్టి కుమార్ మాట్లాడుతూమా జనసేన అధినాయకులు పవన్ కల్యాణ్ మరణించిన కౌలురైతుకు కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఐదు కోట్ల రూపాయలను వితరణగా ఇచ్చేందుకు ప్రకటించారని ఈ ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించి ప్రజలపై మోపిన భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు పాలూరి వీరభద్రరావు . ఎంపీటీసీలు సమాఖ్య అధ్యక్షులు ఆదిమూలం సూర్యనారాయణ ఎంపీటీసీ సభ్యులు పప్పుల సాయిబాబు. గనిశెట్టి నాగలక్ష్మి శ్రీనివాస్. యర్రంశెట్టి వారిపాలెం సర్పంచ్ యర్రంశెట్టి సత్యవేణి. తాతకాపు. నాగుల్లంక సర్పంచ్ యల్లమిల్లి కృష్ణవేణి చిట్టిబాబు. కోఆప్షన్ సభ్యులు షేక్ దొరబాబు. తాటికాయలా శ్రీనివాస్. రెండు యడ్ల ఏసు భాస్కరావు తాటికాయల వెంకటేష్. అడ్డగళ్ళసిరి జ్యోతి నాగరాజు. పాలూరిపణి,అడ్డగళ్ళ చిన్ని షేక్ సుభానీ వివిధ గ్రామాల జనసేన నాయకులు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## సీఎం జగన్ వాలంటీర్ల సన్మాన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు

**శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**



నరసరావుపేట. ఏప్రిల్ 8(ప్రజాపాలన ప్రతినిధి) :నరసరావుపేట జరిగిన వాలంటీర్ల సన్మాన సభకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని 60 అడుగుల రోడ్డు నందు గల వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇంటిలిజెన్స్ లెక్కల ప్రకారం 40 వేల మంది వచ్చినట్లు తెలుస్తుంది అన్నారు. స్టేడియం లోపల ఎంత మంది ఉన్నారో.. అంతే మంది బయట కూడా ఉన్నారని అన్నారు. హెలిప్యాడ్ నుంచి స్టేడియం వద్దకు రావడానికి సుమారు 20 నిమిషాలు పట్టిందంటే ప్రజాధరణ ఏంటో అర్థం చేసుకోవచ్చు అన్నారు. మండుటెండలో జనం రోడ్డు మీద నిలబడ్డారు అంటే అది సీఎం పై ప్రజలకున్న అభిమానానికి నిదర్శనం అన్నారు. నిన్న నరసరావుపేటకు పండగ వాతావరణం వచ్చింది అన్నారు. సీఎం జగన్ మాట్లాడుతుంటే స్టేడియం మోతమిగిపాయిందన్నా రు. 45 నిమిషాలు సీఎం మాట్లాడారు అంటే ప్రతిస్పందన అద్భుతంగా ఉంది అన్నారు. అది చూసే సీఎం సరసరావుపేటకి వరాలు ప్రకటించారని అన్నారు. ఇవాళ జిల్లా కేంద్రంగా ఉన్న నరసరావుపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా ఉండటానికి ఫ్లై ఓవర్ తో పాటు.. 40 ఏళ్ల ఈ ప్రాంత వాసుల కల ఆటో నగర్ ఇవాళ సాకారమైంది. సంతగుడిపాడు గ్రామంలో 5 ఎకరాల్లో వెటర్నరీ కళాశాల ఏర్పాటుకు ఆమోదం తెలపడం జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. సభను విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## కోనసీమ బంద్ కు సహకరించండి:సాధన సమితి పిలుపు

పి. గన్నవరం: ప్రజా పాలన ప్రతినిధి: నూతన జిల్లా ఏర్పాటులో కోనసీమకు అంబేద్కర్ జిల్లాగా పేరు ప్రకటించాలని గతంలో అంబేద్కర్ జిల్లా సాధన సమితి నాయకులు ధర్నాలు చేపట్టారు. కానీ ప్రభుత్వం జిల్లాకు కోనసీమ పేరును ప్రకటించడంతో శనివారం జిల్లా బంద్ కు సమితి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక వర్తకులు, వర్తక సంఘం సభ్యులకు, ప్రభుత్వ కార్యాలయాలకు మరియు పాఠశాలలకు సెలవు ఇవ్వాల్సిందిగా సహకరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి నాయకులు సాధనాల రమేష్, కోట రామ్మోహనరావు, కొక్కిరి రవికుమార్ వివిధ గ్రామాల అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.



## బాలీవుడ్ లో ఆచార్యుడి హంగామా వున్నట్టా లేనట్టా?



మన స్టార్ హీరోల చిత్రాల్లో ప్రతీ మూవీ ఇప్పుడు పాన్ ఇండియా రేంజ్ లో విడుదలవుతున్నాయి. అయితే ఓ సినిమా విషయంలో మాత్రం కన్ఫ్యూజన్ కంటిన్యూ అవుతోంది. ఇటీవల ఇదే తరహా కన్ఫ్యూజన్ పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'భీమ్లానాయక్' విషయంలోనూ నెలకొంది. ఒకేసారి తెలుగుతో పాటు పాన్ ఇండియా వైడ్ గా ఈ మూవీని భారీ స్థాయిలో రిలీజ్ చేస్తారని అంతా భావించారు. దీనిపై వరుస కథనాలు కూడా వినిపించాయి. అయితే హిందీ వెర్షన్ మాత్రం ఇంత వరకు రిలీజ్ కాలేదు. అఫీషియల్ గా హిందీ డబ్బింగ్ వెర్షన్ కు సంబంధించిన ట్రైలర్ ని విడుదల చేశారు కూడా. బి4యు మోషన్ పిక్చర్స్ ఈ మూవీని హిందీలో రిలీజ్ చేయబోతోంది. ఇదిలా వుంటే ఇదే తరహా కన్ఫ్యూజన్ మరో స్టార్ సినిమాకి తలెత్తడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. మెగాస్టార్ చిరంజీవి 'సైరా నరసింహారెడ్డి' తరువాత చేస్తున్న భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ 'ఆచార్య'. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించారు. కరోనా కారణంగా షూటింగ్ ఆలస్యమవుతూ వచ్చిన ఈ మూవీ ఇప్పటికే పలు సార్లు రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది.మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలోని కీలక పాత్రలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఈ మూవీపై సహజంగానే అంచనాలు ఏర్పడ్డాయి. మ్యాట్నీ ఎంటర్ టైన్ మెంట్స్ కొణిదెల ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ ఎట్టకేలకు ఏప్రిల్ 29న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. ఇప్పటి వరకు మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్ లుక్ లిరికల్ వీడియోస్ సినిమాపై అంచనాల్ని పెంచేశాయి.ఇక రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం ఇటీవలే ప్రచార కార్యక్రమాలకు ప్రత్యేకంగా ఓ ప్లాన్ ని సిద్ధం చేసుకుని దాని ప్రకారం ప్రచార పర్వాన్ని హోరెత్తించడానికి రెడీ అవుతోంది. అయితే ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయం ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారి చర్చకు దారితీస్తోంది.బాలీవుడ్ లో ఆచార్యుడి హంగామా వున్నట్టా లేనట్టా? అని నెటిజన్ లు చర్చించుకుంటున్నారట. అయితే మేకర్స్ మాత్రం ఈ చిత్రాన్ని హిందీలో కూడా రిలీజ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారని త్వరలోనే ఆ విషయాన్ని వెల్లడిస్తారని చెబుతున్నారు.మెగాస్టార్ చిరంజీవికి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కు హిందీలో మంచి మార్కెట్ వుంది. ఇటీవల ట్రిపుల్ ఆర్ తో రామ్ చరణ్ కు బాలీవుడ్ లో మార్కెట్ తో పాటు క్రేజ్ కూడా భారీ స్థాయిలో పెరిగింది. అది 'ఆచార్య'కు ప్లస్ అవుతుందనే ఆలోచనతో మేకర్స్ ఈ మూవీని కూడా హిందీలో విడుదల చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే మేకర్స్ నుంచి మాత్రం దీనిపై ఇంత వరకు ఎలాంటి ప్రకటన రాకపోవడంతో బాలీవుడ్లో ఆచార్యుడి హంగామా వున్నట్టా లేనట్టా? అని అంతా చర్చించుకుంటున్నారు.


## 'పుష్ప-2' జేగంట మోగించేది అపుడే!




'పుష్ప: ది రైజ్' ఇంటా బయటా బాక్సాఫీస్ వద్ద దుమ్ము రేపిన సంగతి తెలిసిందే. పుష్ప రాజ్ గా బన్నీ నటన ఆహార్యానికి గొప్ప ప్రశంసలు కురిసాయి. పుష్పరాజ్ ఇమ్మిటేషన్స్ నెవ్వర్ బిఫోర్ అనేంతగా సంచలనం అయ్యాయి. ఇక ఈ సినిమాకి దేవీశ్రీ ఇచ్చిన రాకింగ్ ట్యూన్స్ ఇటు తెలుగు రాష్ట్రాలు సహా అటు ఉత్తరాదినా వేవ్స్ క్రియేట్ చేశాయి. ఇంతటి భారీ విజయం తర్వాత బన్నీ ఇప్పుడు సీక్వెల్ కోసం ప్రిపరేషన్ లో ఉన్నారు.సుకుమార్ పనితనానికి ఇప్పటికే బాలీవుడ్ సహా అన్నిచోట్లా ప్రశంసలు కురుస్తున్నాయి.. తాజా సమాచారం మేరకు.. పుష్ప 2 మొదటి షెడ్యూల్ ను ప్రారంభించడానికి టీమ్ రెడీ అవుతోంది. ఇప్పటికే అల్లు అర్జున్ ప్రిపరేషన్ మొదలు పెట్టే ఆలోచనలో ఉన్నారని సమాచారం.టీమ్ పూర్తిగా మూడు నెలల్లో అన్నివిధాలా సమాయత్తమవుతుంది. జూలైలో సెకండ్ పార్ట్ షూటింగ్ స్టార్ట్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోందని టాక్ వినిపిస్తోంది.సుక్కూ అండ్ టీమ్ ఇప్పటికే లొకేషన్ ల వేట సాగిస్తోంది. స్క్రిప్ట్ పరంగా పుష్ప 2 ప్రీ-ప్రొడక్షన్ వర్క్ ఇప్పటికే ప్రారంభమైంది. అయితే సెట్స్ కి వెళ్లే ముందే అల్లు అర్జున్ తన కుటుంబంతో ఒక చిన్న విహార యాత్రకు వెళతారని సమాచారం.ప్రస్తుతానికి సుకుమార్ డైలాగ్స్పై ఎక్కువ దృష్టి పెట్టాడు. పార్ట్ టూలో పంచ్ లు అదిరిపోతాయని సమాచారం. బ్లాక్ బస్టర్ పుష్పకు డైలాగ్స్ రాసిన శ్రీకాంత్ విస్సా రెండో భాగానికి కూడా డైలాగ్స్ అందించనున్నారు.అలాగే మేకర్స్ ఫస్ట్ షెడ్యూల్ లో ఫహద్ ఫాసిల్ - అల్లు అర్జున్ పై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారని సమాచారం. ఈ చిత్రంలో భారీ తారాగణం నటించనుంది. రష్మిక బాలీవుడ్ చిత్రాలను జూలై నాటికి పూర్తి ఏసి పుష్ప టీమ్ తో చేరుతుంది.

## ఊటీలో వేట సాగిస్తున్న ఘోస్ట్..!

కింగ్ అక్కినేని నాగార్జున నటిస్తున్న లేటెస్ట్ హై ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్ "ది ఘోస్ట్". టాలెంటెడ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు తెరకెక్కుతోన్న ఈ సినిమాలో సోనాలి చౌహాన్ హీరోయిన్ గా నటిస్తోంది. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న 'ది ఘోస్ట్' మూవీకి సంబంధించిన దుబాయ్ షెడ్యూల్ ఇటీవలే పూర్తయింది. ఈ షెడ్యూల్ లో కొన్ని కీలక సన్నివేశాలు - యాక్షన్ ఘట్టాలతో పాటుగా ఒక సాంగ్ ను చిత్రీకరించారు. ఇదే క్రమంలో తదుపరి షెడ్యూల్ ను చిత్ర యూనిట్ ఊటీలో ప్రారంభించారు. ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా తెలియచేశారు చిత్ర దర్శకుడు ప్రవీణ్ సత్తారు. "ఊటీలో ఉదయాలు ఎప్పుడూ అద్భుతంగా ఉంటాయి" అంటూ 'ది ఘోస్ట్' షూటింగ్ లొకేషన్ లోని ఓ పిక్ షేర్ చేశారు. ఈ చిత్రాన్ని గ్రాండ్ విజువల్స్ తో అధునాతన సాంకేతికతతో అద్భుతమైన లొకేషన్స్ లో గ్రాండ్ స్కేల్ లో రూపొందిస్తున్నారని అర్థం అవుతోంది. ఇందులో నాగార్జున - సోనాల్ చౌహాన్ ఇంటర్ పోల్ ఆఫీసర్స్ గా కనిపించనున్నారు. గుల్ పనాంగ్ - అనైకా సురేంద్రన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'ది ఘోస్ట్' మూవీ టైటిల్ అండ్ ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. యాక్షన్ ప్యాక్డ్ రోల్ లో నాగ్ గెటప్ మరియు ఆయన మేకోవర్ అక్కినేని అభిమానులని ఆకట్టుకుంటున్నాయి. సోనాలి నారంగ్ సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పి మరియు నార్త్ స్టార్ ఎంటర్టైన్మెంట్ ప్రై.లి బ్యానర్స్ పై నారాయణ్ దాస్ కె నారంగ్ - పుష్కర్ రామ్మోహనరావు - శరత్ మరార్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ముఖేష్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నారు. రాబిన్ సుబ్బు మరియు నభా మాస్టర్ యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. వీలైనంత త్వరగా చిత్రీకరణ పూర్తి చేసి సినిమాని థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు.'బంగార్రాజు' వంటి బ్లాక్ బస్టర్ నాగార్జున నుంచి రాబోతున్న "ది ఘోస్ట్" సినిమాపై మంచి అంచనాలే ఉన్నాయి. దర్శకుడు ప్రవీణ్ సత్తారు 'పీఎస్వీ గరుడ వేగ' వంటి సక్సెస్ ఫుల్ చిత్రాన్ని అందిస్తారని నమ్ముతున్నారు. మరి ఈ సినిమాతో నాగ్ ఎలాంటి విజయాన్ని అందుకుంటారో చూడాలి.




## 'కృష్ణ వ్రిందా విహారి' డైలమాకి కారణం?



బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ క్షణం తీరిక లేనంత బిజీగా ఉన్న నటుల్లో నాగశౌర్య పేరు ఉంది. జయాపజయాలతో పని లేకుండా అతడు వరుసగా చిత్రాల్లో నటిస్తున్నాడు. సొంత బ్యానర్ లో నటిస్తూనే బయటి బ్యానర్లకు పని చేస్తున్నాడు. తాజాగా అతడు నటిస్తున్న కృష్ణ వ్రిందా విహారి రిలీజ్ అప్ డేట్ లేకపోవడం చర్చనీయాంశమైంది. ఇది రొమాంటిక్ ఎంటర్ టైనర్.. నాగ శౌర్య సరసన బాలీవుడ్ నటి షిర్లీ సెటియా నటిస్తోంది. అనీష్ ఆర్ కృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఐరా క్రియేషన్స్ నిర్మించింది.తాజా గుసగుసల ప్రకారం.. కృష్ణ వ్రిందా విహారి వాయిదా పడినట్లు తెలుస్తోంది. తొలుత ఈ చిత్రం 22 ఏప్రిల్ 2022న ప్రేక్షకుల ముందుకు రానుందని మేకర్స్ వెల్లడించారు. కానీ ఉగాది శుభాకాంక్షలు పోస్టర్ లో కానీ మొదటి పాట ప్రకటన పోస్టర్ లో కానీ మేకర్స్ విడుదల తేదీని పేర్కొనలేదు. దీంతో రిలీజ్ తేదీపై అభిమానుల్లో ప్రేక్షకుల్లో అనుమానాలు నెలకొన్నాయి. అయితే టీమ్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.శౌర్య కొన్ని వరుస ప్రయోగాలతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఈసారి కూడా నేటితరం మెచ్చే కంటెంట్ తో వస్తున్నాడు. రాధికా శరత్ కుమార్ కీలక పాత్రలో నటిస్తుండగా.. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్- సత్య- బ్రహ్మాజీ- రాహుల్ రామకృష్ణ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్వర సాగర్ మహతి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

## మెగా హీరోకి భారీ అడ్వాన్స్ ఇచ్చిన సోని..!



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మరికొన్ని గంటల్లో 'గని' సినిమా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. కిరణ్ కొర్ర పాటి దర్శకత్వంలో గని సినిమా ను అల్లు బాబీ మరియు సిద్దు ముద్దలు కలిసి సంయుక్తంగా నిర్మించారు. భారీ అంచనాల నడుమ రూపొందిన ఆ సినిమా తర్వాత వరుణ్ ఎఫ్ 3 సినిమా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఇదే సమయంలో వరుణ్ సోని ఎంటర్ టైన్మెంట్స్ వారితో ఒప్పందం చేసుకున్నాడట. సోని ఎంటర్ టైన్మెంట్స్ వారు ఈమధ్య సౌత్ లో కూడా సినిమాలను నిర్మించేందుకు మరియు వెబ్ సిరీస్ లపై దృష్టి పెట్టింది. అందులో భాగంగానే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తో ప్రాజెక్ట్ కు గాను ఏకంగా 18 కోట్ల రూపాయలతో డీల్ ను కుదుర్చుకున్నట్లుగా తెలుస్తోంది. అందుకోసం భారీ మొత్తంలో అడ్వాన్స్ ను కూడా వరుణ్ ఇప్పటికే తీసుకున్నాడని కూడా సమాచారం అందుతోంది.సోని వారు ప్రస్తుతం ఒక భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ను వరుణ్ తేజ్ తో ప్లాన్ చేస్తున్నారట. అది సినిమా నా లేదా వెబ్ సిరీస్ అయ్యి ఉంటుందా అనే విషయం లో క్లారిటీ రావాల్సి ఉంది. సోని వారి నుండి ఇప్పటి వరకు వచ్చిన పలు సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు ఉత్తర భారతంలో మంచి డిమాండ్ ను కలిగి ఉంటాయి. కనుక వరుణ్ తో వారు చేయబోతున్న ప్రాజెక్ట్ ఖచ్చితంగా ఒక భారీ ప్రాజెక్ట్ గా నిలుస్తుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.వరుణ్ తేజ్ హీరోగా వారు చేయబోతున్న ప్రాజెక్ట్ గురించి ఒకటి రెండు వారాల్లో అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. ఇప్పటికే వరుణ్ చేతిలో ఉన్న గని మరియు ఎఫ్ 3 సినిమాల షూటింగ్స్ పూర్తి అయ్యాయి. కనుక వెంటనే సోని వారి కి వరుణ్ డేట్లు ఇచ్చే అవకాశాలు ఉన్నాయంటూ సమాచారం అందుతోంది. వరుణ్ ఈ ఏడాదిలోనే సోని వారి ప్రాజెక్ట్ తో ప్రేక్షకుల ముందుకు వస్తాడేమో చూడాలి.మెగా ఫ్యామిలీ హీరోలు మెల్ల మెల్లగా బాలీవుడ్ లో అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే ఆర్ ఆర్ ఆర్ తో రామ్ చరణ్ కు బాలీవుడ్ లో మంచి గుర్తింపు దక్కింది. పుష్ప సినిమా తో అల్లు అర్జున్ కూడా పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. కనుక వరుణ్ తేజ్ కూడా త్వరలోనే సోని వారి బ్యానర్ లో చేయబోతున్న సినిమా లేదా వెబ్ సిరీస్ తో పాన్ ఇండియా స్టార్ గా ఎదిగే అవకాశాలు ఉన్నాయంటూ టాక్ వినిపిస్తుంది.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com